http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

బుధవారం 13 నవంబర్ 2024

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5    వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad









## పేటెంట్ల నమోదులో భారత్ దూకుడు

- వరల్డ్ టాప్-6లోకి ఎంట్రీ
- వినూత్న ఆవిష్కరణలపై మేధో హక్కులు కోరుతూ దరఖాస్తులు
- 2023లో భారత్ లో 64,480 దరఖాస్తులు దాఖలు
- ఈ జాబితాలో చైనా నెంబర్ వన్

# ఇక దబిడి...దబిడే

## ఇచ్చిన హామీలేంటి.? అమలు చేసిందేంటి.?

- అధికార కాంగ్రెస్‌ను నిలదీసేందుకు..భారీ కార్యక్రమానికి ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది
- వన్ ఇయర్ టైమ్ ఇవ్వాలనే ఆలోచనతో ఎక్కువగా దూకుడు ప్రదర్శించడం లేదు బీఆర్ఎస్ నేతలు
- ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై 11 నెలలు అయిపోతుంది
- వచ్చే నెల 7వ తేదీ నాటికి ఏడాది పూర్తి చేసుకుంటుంది




హైదరాబాద్

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది అయిన సందర్భంగా.. పెద్ద ఎత్తున నిరసనకు రెడీ అవుతోంది. ఇచ్చిన హామీలేంటి.? అమలు చేసిందేంటి.? అంటూ అధికార కాంగ్రెస్‌ను నిలదీసేందుకు.. భారీ కార్యక్రమానికి ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అపోజిషన్ రోల్‌లో తగ్గడం లేదు బీఆర్ఎస్. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎక్స్‌పోజ్ చేస్తూనే ఉంది. అయితే వన్ ఇయర్ టైమ్ ఇవ్వాలనే ఆలోచనతో ఎక్కువగా దూకుడు ప్రదర్శించడం లేదు బీఆర్ఎస్ నేతలు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై 11 నెలలు అయిపోతుంది. వచ్చే నెల - మిగతా3లో



### రౌడీయిజం, గుండాయిజం చేస్తే..

# తాట తీస్తాం

- వికారాబాద్ జిల్లా కలెక్టర్‌పై జరిగిన దాడి ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని
- ఈ అమానుష కాండకు పాల్పడిన కుట్రదారులు ఎవరో విచారణ చేస్తున్నాం
- అన్ని విషయాలు త్వరలోనే బయటకు వస్తాయి
- ఏ అంశాన్ని రాజకీయం చేయాలనే ఆలోచన తమకు లేదు
- ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు

హైదరాబాద్

వికారాబాద్ జిల్లా కలెక్టర్‌పై దాడి ఘటన నేపథ్యంలో రౌడీయిజం, గుండాయిజంతో ప్రభుత్వ అధికారులను బెదిరిస్తే ఊరుకునేది లేదని ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు హెచ్చరించారు. మంగళవారం సీఎల్పీ మీడియా పాయింట్ వద్ద మంత్రి డి.శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. వికారాబాద్ జిల్లా కలెక్టర్‌పై జరిగిన దాడి ఘటనను ప్రభుత్వం తీవ్రంగా - మిగతా3లో

## రాష్ట్రంలో కొత్తగా 4 డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్స్

- ఆరోగ్యశాఖ దామోదర రాజనర్సింహా
- నాసిరకం, నకిలీ మెడిసిన్ తయారు చేసే, అమ్మేవారిపై కఠిన చర్యలు
- ఫార్మా ఇండస్ట్రీస్, డ్రగ్ మ్యానుఫాక్చరింగ్ యూనిట్స్, మెడికల్ హాల్స్, ఫార్మసీలలో మరింత విస్తృతంగా తనిఖీలు చేయాలి
- ఫార్మా సంస్థలు ఉన్న చోట అదనంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను నియమించాలి



హైదరాబాద్

నాసిరకం, నకిలీ మెడిసిన్ తయారు చేసే ముఠా ఆటకట్టించేందుకు తెలంగాణ ఆరోగ్య శాఖ సిద్ధమైంది. వాటిని అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డ్రగ్ కంట్రోల్ అథారిటీ (డీసీఏ) అధికారులను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ ఆదేశించారు. ఫార్మా ఇండస్ట్రీస్, డ్రగ్ మ్యానుఫాక్చరింగ్ యూనిట్స్, - మిగతా3లో


## తెలంగాణ సీఎం వచ్చి అబద్ధాలు చెప్పాడు

- మహారాష్ట్రలో కిషన్ రెడ్డి ఆగ్రహం
- కాంగ్రెస్ చేసిన మోసాలు చెప్పేందుకే తాను వచ్చానన్న కిషన్ రెడ్డి
- ఆరు గ్యారెంటీలు, 420 హామీలు కాంగ్రెస్ అమలు చేయలేదన్న కేంద్రమంత్రి
- మహారాష్ట్ర ప్రజలను కూడా మభ్యపెట్టాలనుకుంటున్నారని విమర్శ



# పల్లెల్లో స్థానిక సందడి


- సంక్రాంతిలోపు గ్రామాల్లో కొత్త పాలకులు!
- మంత్రి పొంగులేటి ప్రకటనతో ప్రజల్లోకి ఆశావహులు
- రిజర్వేషన్లపై ఉత్కంఠ
- బలమైన అభ్యర్థులను బరిలో దింపేందుకు పార్టీల వ్యూహాలు
- వార్డులు, పంచాయతీల వారీగా ఓటరు జాబితా ఇప్పటికే విడుదల
- సర్పంచ్‌గా పోటీ చేయాలనుకునే ఆశావాహులు ప్రజల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నం



హైదరాబాద్

స్థానికసంస్థల ఎన్నికల సందడి మొదలైంది. ఎప్పుడు నోటిఫికేషన్ విడుదల అయినా పోటీలో ఉండేలా ఆశావాహులు సన్నద్ధమవుతున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల కసరత్తులో భాగంగా వార్డులు, పంచాయతీల వారీగా ఓటరు జాబితా ఇప్పటికే విడుదల కావడంతో ఒక్కసారిగా పల్లెల్లో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. ఓటరు జాబితా పట్టుకుని ఆశావాహ నేతలు సామాజికవర్గాల వారీగా లెక్కలు వేసుకుంటున్నారు. రిజర్వేషన్లు ఖరారు అయిన తరువాత అందుకు అనుగుణంగా ఆయా పంచాయతీలు, - మిగతా3లో

## కాంగ్రెస్ ఎప్పటికీ ఆ తరగతులను ఎదగనీయదు




- ఇండియాను పరిపాలించడానికి తాము పుట్టినట్టు ఆ రాజకుటుంబం అనుకుంటుంది
- దళితులు, వెనుకబడిన తరగుతులు, ఆదివాసీలు ఎదగకుండా చేసింది
- మహారాష్ట్ర అభివృద్ధికి బీజేపీ భరోసా ఇస్తుంది
- ఒకటిగా ఉంటేనే సురక్షితంగా ఉంటాం

## రేవంత్ నిన్ను వదలను

- ఢిల్లీలో కేటీఆర్ సవాల్
- రాహుల్ గాంధీ క్రోనీ క్యాపటలిజం, అవినీతి గురించి మాట్లాడుతున్నారు
- కొందరు పారిశ్రామికవేత్తలు అధికారవర్గానికి దగ్గరగా ఉండి లక్షల కోట్లు కొల్లగొడుతున్నారు
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వందల కోట్ల రూపాయల కాంట్రాక్ట్‌ను తన సొంత బామ్మర్దికి అప్పగించారు





## దేశాన్ని ప్రపంచానికి డ్రోన్ హబ్‌గా మార్చడమే లక్ష్యం

- దేశాన్ని ప్రపంచానికి డ్రోన్ హబ్‌గా మార్చడం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది
- దేశం డ్రోన్ హబ్ మారడం భారత ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుంది
- మేక్ ఇన్ ఇండియా, స్వావలంబన భారతదేశం కార్యక్రమానికి గణనీయంగా దోహదపడుతుంది
- 2029 నాటికి తాము రూ.50 వేల కోట్ల రక్షణ ఎగుమతుల లక్ష్యాన్ని చేరుకుంటామని ఆశిస్తున్నాం
- రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్




## భూములను ఆక్రమిస్తున్న వక్ఫ్ బోర్డుకు ముకుతాడు

- కర్ణాటకలో గ్రామస్థుల ఆస్తులను వక్ఫ్ బోర్డు కబళిస్తోంది
- వక్ఫ్ బోర్డులో మార్పులను తాము వ్యతిరేకిస్తున్నట్లు జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చెబుతున్నారు
- జేఎంపీ-కాంగ్రెస్ లూటీ చేసిన సొమ్మును వెనక్కి రప్పిస్తాం
- కేంద్ర హోం మంత్రి అమిత్‌షా

# కాంగ్రెస్ ఎప్పటికీ ఆ తరగతులను ఎదగనీయదు

కాంగ్రెస్ పార్టీ ఏరోజూ వెనుకబడిన తరగతులను పట్టించుకున్న పాపాన పోలేదని, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దళితులు, వెనుకబడిన తరగతుల వారు ఎదగడానికి దోహదపడలేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మహారాష్ట్రలోని చంద్రాపూర్ జిల్లా చిముర్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో మోదీ మాట్లాడుతూ, ఇండియాను పరిపాలించడానికి తాము పుట్టినట్టు ఆ రాజకుటుంబం అనుకుంటుందని కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. ఆ కారణంగానే స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దళితులు, వెనుకబడిన తరగుతులు, ఆదివాసీలు ఎదగకుండా చేసిందని అన్నారు. రాజీవ్ గాంధీ నాయకత్వంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఒక అడ్వర్‌టైజ్‌మెంట్‌ను మోదీ ప్రస్తావిస్తూ, అది ఆ పార్టీ రిజర్వేషన్ వ్యతిరేక వైఖరిని ప్రతిబింబిస్తుందని చెప్పారు. దళితులు, వెనుకబడిన తరగతులు, ఆదివాసీలకు ప్రత్యేక హక్కులను ప్రశ్నించేలా ఆ ప్రకటన ఉందని చెప్పారు. కశ్మీర్‌లో 370వ అధికరణను రద్దు చేయడంపై మాట్లాడుతూ, యావద్దేశానికి ఒకే రాజ్యాంగం అమలు కావడానికి ఏడు దశాబ్దాలు పట్టిందన్నారు. కశ్మీర్‌లో 370వ అధికరణను పునరుద్ధరించడానికి మీరు అంగీకరిస్తారా అని సభికులను



ఉద్దేశించి ప్రధాని ప్రశ్నించారు.

**బీజేపీ మేనిఫెస్టోపై..**

భారతీయ జనతా పార్టీ ఎన్నికల మేనిఫెస్టో మహారాష్ట్ర అభివృద్ధికి భరోసా ఇస్తుందన్నారు. మహారాష్ట్రలోని మహాయుతి కూటమి, కేంద్రంలోని బీజేపీ-ఎన్డీయే కూటమితో కలిసి రెట్టింపు స్పీడుతో మహారాష్ట్రను అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్తుందని హామీ ఇచ్చారు. గత 2.5 ఏళ్లలో డబుల్ స్పీడ్ డవలప్‌మెంట్‌ను ప్రజలు చూసారని, గరిష్ట పెట్టుబడులు మహారాష్ట్ర వచ్చాయని చెప్పారు. కొత్త విమానాశ్రయాలు, ఎక్స్‌ప్రెస్‌వేలు వచ్చాయని, డజను వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయని, 100 రైల్వే స్టేషన్లను ఆధునీకరించామని తెలిపారు.

**ఒకటిగా ఉంటేనే సురక్షితంగా ఉంటాం**

అందరూ ఒకటిగా కలిసుంటేనే క్షేమంగా ఉంటామని మరోసారి మోదీ తన నినాదాన్ని వినిపించారు. దేశంలో గిరిజన జనాభా సుమారు 10 శాతం ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ కమ్యూనిటీని కులాల పేరుతో విడగొట్టి బలహీనపరచాలని అనుకుంటోందని చెప్పారు. అంతర్గత పోరుతో గిరిజనుల ఐక్యతను దెబ్బతీసే ప్రయత్నం ఆ పార్టీ చేస్తోందన్నారు. అదే జరిగితే గిరిజనుల ఐక్యత దెబ్బతింటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రిన్స్ (రాహుల్) ఇదే విషయాన్ని విదేశంలో ప్రకటించారని, కాంగ్రెస్ కుట్రలో మనం భాగం కారాదని, కలిసికట్టుగా ఉండాలని మోదీ పిలుపునిచ్చారు. కాగా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఒకే విడతలో నవంబర్ 20న జరుగనుండగా, నవంబర్ 23న ఫలితాలు వెలువడతాయి.

## పేటెంట్ల నమోదులో భారత్ దూకుడు...

గత కొంతకాలంగా వినూత్న ఆవిష్కరణలకు సంబంధించి భారతీయుల నుంచి పేటెంట్ హక్కుల కోసం వస్తున్న దరఖాస్తులు భారీగా పెరిగాయి. 2018 నుంచి 2023 మధ్య కాలంలో భారత్ లో పేటెంట్లు, పారిశ్రామిక డిజైన్లు, ట్రేడ్ మార్కు లైసెన్స్ లకు సంబంధించిన మేధోపరమైన హక్కులు కోరుతూ దరఖాస్తులు రెట్టింపయ్యాయయని డబ్ల్యూఐపీఓ (వరల్డ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ ఆర్గనైజేషన్) తాజా నివేదిక వెల్లడించింది. భారత్ మొదటిసారిగా మేధోపరమైన హక్కుల దరఖాస్తుల జాబితాలో టాప్-10లోకి ప్రవేశించింది. డబ్ల్యూఐపీవో నివేదిక ప్రకారం... దీనికి సంబంధించి అత్యధిక దరఖాస్తులతో చైనా అగ్రస్థానంలో ఉంది. 2023లో చైనాలో 10 లక్షల 64 వేల దరఖాస్తులు దాఖలయ్యాయి. ఈ జాబితాలో చైనా తర్వాత అమెరికా (5.18 లక్షలు), జపాన్ (4.14 లక్షలు), దక్షిణ కొరియా (2.87 లక్షలు), జర్మనీ (1.33 లక్షలు) టాప్-5లో ఉన్నాయి. ఇక భారత్... 64,480 పేటెంట్ దరఖాస్తులతో 6వ స్థానంలో నిలిచింది.

## వయనాడ్‌లో ఒకే ఒక్కడు

**తిరువనంతపురం :** రళలోని వయనాడ్ లోక్సభ ఉప ఎన్నికల్లో అనేక పరిణామాలు వెలుగు చూస్తున్నాయి. రాహుల్ గాంధీ రాజీనామా తో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యంగా మారింది. రాహుల్ బదులు ఆయన సోదరి ప్రియాంక గాంధీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. దాదాపు 16 మంది ఇక్కడ పోటీలో ఉన్నారు. అయితే అందులో 15 మంది స్థానికేతరులు కావడం విశేషం. అయితే అందులో ఇద్దరు తెలుగు వ్యక్తులు ఉండడం కూడా అంతకంటే విశేషం. తిరుపతి జిల్లా చిన్నగొట్టిగల్లు మండలం దేవరకొండకు చెందిన దుగ్గిరాల నాగేశ్వరరావు అక్కడ పోటీ చేస్తున్నారు. మరొకరు హైదరాబాద్ కు చెందిన డాక్టర్ నాగేశ్వరరావు సైతం బరిలో నిలిచారు. హైదరాబాదులో నివాసం ఉంటున్న నాగేశ్వరరావు జాతీయ జనసేన పార్టీ తరఫున పోటీ చేస్తున్నారు. అలాగే ఏపీకి చెందిన షేక్ జలీల్ నవరంగ్ కాంగ్రెస్ పార్టీ నుంచి బరిలో దిగుతున్నారు. ఎంపి స్థానానికి ఈనెల 13న పోలింగ్ జరగనుంది. మొత్తం 16 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. 15 మంది స్థానికేతరులు కాగా.. 11 మంది ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కావడం గమనార్హం.

# కుటుంబ త్యాగాలు ఖర్గేకు గుర్తులేవా? సూటిగా ప్రశ్నించిన యోగి

**ముంబై:** కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. కొందరు సాధువుల వేషంలో ఉంటూ రాజకీయాల్లోకి వచ్చారని, వారిలో ముఖ్యమంత్రులైన వారూ కూడా ఉన్నారని పరోక్షంగా యోగిపై ఖర్గే ఇటీవల వ్యాఖ్యలు చేశారు. దీనిపై యోగి ఆదిత్యనాథ్ మహారాష్ట్రలోని అమరావతిలో మంగళవారంనాడు ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార సభలో విరుచుకుపడ్డారు. సొంత కుటుంబం చేసిన త్యాగాలు ఖర్గే మరిచిపోయారా? అంటూ నిలదీశారు. ''కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నా మీద అనవసరంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆయన చాలా కోపంగా ఉన్నారు. ఖర్జేజీ...మీ వయసును నేను గౌరవిస్తున్నాను. మీరు ఆగ్రహించదలిస్తే హైదరాబాద్ నిజాంపై ఆగ్రహించండి. నిజాం రజాకార్లు మీ గ్రామాన్ని తగులబెట్టారు. అత్యంత పాశవికంగా హిందువులను చంపారు. మీ తల్లిగారు, సోదరరి, మీ కుటుంబ సభ్యులను అగ్నికి ఆహుతి చేశారు. ఈ వాస్తవాలు దేశ ప్రజల ముందున్నాయి. ఖర్గేకు కూడా సంఘటన గుర్తుకు ఉంటుంది. అయితే దాని గురించి ఆయన మాట్లాడరు. ఎందుకంటే ఆ విషయం మాట్లాడితే ఓ వర్గం ఓట్లకు కాంగ్రెస్ దూరమవుతుంది. ఓట్ల కోసం తన కుటుంబం చేసిన త్యాగాన్ని ఆయన (ఖర్గే) మర్చిపోయారు" అని యోగి విమర్శించారు. కాంగ్రెస్



పార్టీకి అధికార దాహం ఉందని, 'ముస్లిం గ్యాంగ్' ప్రభావం కారణంగానే దేశ విభజనకు ఆ పార్టీ ఒప్పుకుందని యోగి ఆరోపించారు. దేశంలో ఎన్నో ఎన్నికలు జరుగుతుంటాయనీ, అయితే దేశ భవిష్యత్తును నిర్ణయించే కొన్ని ఎన్నికలు చాలా కీలకమని ఆయన అన్నారు. 1946లో కూడా దేశభవిష్యత్తును మార్చే ఎన్నికలు జరిగాయని, అధికారదాహంతో 'ముస్లిం గ్యాంగ్' ఉచ్చులో చిక్కుకున్న కాంగ్రెస్ దేశప్రజలను వంచించిందని, ఆ తర్వాత ఏమి జరిగిందో అందరికీ తెలుసునని చెప్పారు. దేశం ముక్కలైందని, మొదట్నించీ ఒకటిగా ఉన్న ఇండియా విడిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, నవంబర్ 20న ఒకే విడతలో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగనుంది. 23న ఫలితాలు వెలువడతాయి.

# తృష్ణా రేకు మిస్ టీన్ యూనివర్స్-2024 కిరీటం



ఈ ఏడాదికిగాను 'మిస్ టీన్ యూనివర్స్ కిరీటాన్ని భారత్‌కు చెందిన తృష్ణా రే దక్కించుకున్నారు. ఇటీవల దక్షిణాఫ్రికాలోని క్లింబరీ వేదికగా ఈ అందాల పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో పెరూ, దక్షిణాఫ్రికా, బ్రెజిల్, కెన్యా, పోర్చుగల్, నమీబియా, నెదర్లాండ్స్ సహా వివిధ దేశాలకు చెందిన అందగత్తెలు పాల్గొన్నారు. పోటీల్లో ఉన్న అందరినీ వెనక్కినెట్టి 19 ఏళ్ల తృష్ణా రే మిస్ టీన్ యూనివర్స్ కిరీటాన్ని సొంతం చేసుకున్నారు. పెరూకు చెందిన అన్నే థోర్సెన్, నమీబియాకు చెందిన ప్రెషియస్ ఆండ్రీ రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. తృష్ణా రే కల్నల్ దిలీప్ కుమార్ రే, రాజశ్రీ రేల కుమార్తె. ఆమె ఒడిశా రాష్ట్రానికి చెందిన యువతి. ప్రస్తుతం భువనేశ్వర్‌లో కేఐఐటీ యూనివర్సిటీలో ఫ్యాషన్ టెక్నాలజీ చదువుతున్నారు. గత ఏడాది ఏప్రిల్‌లో జరిగిన మిస్ టీన్ యూనివర్స్ ఇండియా పోటీల్లో విజేతగా నిలిచిన తృష్ణా.. తాజాగా అంతర్జాతీయ వేదికపై జరిగిన పోటీల్లోనూ విజయం సాధించారు. ఈ పోటీలకు సంబంధించిన వీడియోను నిర్వాహకులు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయగా పలువురు నెటిజన్‌లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు తృష్ణా విజయానికి సంబంధించిన విషయాలను కేఐఐటీ ఇన్‌స్టిట్యూట్ తన అధికారిక వెబ్‌సైట్‌లో పోస్ట్ చేసింది. తృష్ణా గెలుపు దేశానికి గర్వకారణమని పేర్కొన్నది.

## దేశాన్ని ప్రపంచానికి డ్రోన్ హబ్‌గా మార్చడమే లక్ష్యం



భారత దేశాన్ని ప్రపంచానికి డ్రోన్ హబ్‌గా మార్చడమే తమ లక్ష్యమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. దేశాన్ని ప్రపంచానికి డ్రోన్ హబ్‌గా మార్చడం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. మంగళవారం ఢిల్లీ డిఫెన్స్ డైలాగ్‌లో రాజ్‌నాథ్ సింగ్ ప్రసంగించారు. దేశం డ్రోన్ హబ్ మారడం భారత ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని.. మేక్ ఇన్ ఇండియా, స్వావలంబన భారతదేశం కార్యక్రమానికి గణనీయంగా దోహదపడుతుందని అన్నారు. తాము IDEX, ADITI పథకాల ద్వారా ఆవిష్కరణలకు అవార్డులను కూడా ప్రారంభించామని రాజ్‌నాత్ తెలిపారు. భారత్ నుంచి పెరుగుతున్న రక్షణ వస్తువుల ఎగుమతిలో కృషి ఫలాలను చూస్తున్నామని, ప్రస్తుతం భారతదేశం 100 దేశాలకు రక్షణ పరికరాలను ఎగుమతి చేస్తోందని ఆయన తెలిపారు. 2023-24లో భారత్ నుంచి రక్షణ ఎగుమతులను దిగుమతి చేసుకున్న దేశాల్లో మొదటి మూడు స్థానాల్లో అమెరికా, ఫ్రాన్స్, అర్మేనియా ఉన్నాయని చెప్పారు. 2029 నాటికి తాము రూ.50 వేల కోట్ల రక్షణ ఎగుమతుల లక్ష్యాన్ని చేరుకుంటామని ఆశిస్తున్నామని రక్షణ మంత్రి చెప్పారు. సైబర్ స్పేస్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో సాంకేతికతపై పనిచేసే ప్రముఖ దేశాల జాబితాలో చేరేందుకు భారత్ కట్టుబడి ఉందన్నారు. ఇప్పటికే DRDO ప్రాజెక్టుల కోసం AI ఫ్రేమ్‌వర్క్, మార్గదర్శకాలను అనుసరిస్తున్నామన్నారు. జాతీయ భద్రతకు వ్యతిరేకంగా యుద్ధ ముప్పును ఎదుర్కోవడం కోసం రక్షణ వ్యూహాన్ని అనుసరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.

## భూములను ఆక్రమిస్తున్న వక్ఫ్ బోర్డుకు ముకుతాడు




**రాంచీ:** కనిపించిన ప్రతి భూమి, ఆస్తి తమదేనంటూ వాటిని వక్ఫ్ బోర్డు తమ నియంత్రణలోకి తీసుకుంటోందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఆరోపించారు. వక్ఫ్ బోర్డులో మార్పులు తీసుకురావడానికి, సంబంధిత చట్టాన్ని సవరించడానికి సమయం వచ్చిందని చెప్పారు. జార?ండ్‌లోని బాఘ్‌మారాలో మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో అమిత్‌షా మాట్లాడుతూ, భూములను తమ నియంత్రణలోకి తీసుకోవడం వక్ఫ్ బోర్డుకు ఒక అలవాటుగా మారిందన్నారు. కర్ణాటకలో గ్రామస్థుల ఆస్తులను వక్ఫ్ బోర్డు కబళిస్తోందని, వారి భూములతో పాటు ఆలయ భూములు, రైతుల భూములను తమ నియంత్రణలోకి తెచ్చుకుంటోందని అన్నారు. ''ఇప్పుడు చెప్పండి...వక్ఫ్ బోర్డులో మార్పులు చేయాలా? వద్దా?" అని సభికులను ఉద్దేశించి ఆయన ప్రశ్నించారు.

**హేమంత్, రాహుల్ ఏం చేసినా సరే...**

వక్ఫ్ బోర్డులో మార్పులను తాము వ్యతిరేకిస్తున్నట్టు జార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చెబుతున్నారని, అయితే వాళ్లు ఎన్ని చెప్పినా వక్ఫ్ చట్టానికి సవరణలు తెచ్చే బిల్లును బీజేపీ ఆమోదిస్తుందని, దానిని ఎవరూ ఆపలేరని అమిత్‌షా స్పష్టం చేశారు. అదేవిధంగా జార్ఖండ్‌లో చొరబాటుదారులకు అడ్డుకట్ట వేసేందుకు ఉద్దేశించిన ఉమ్మడి పౌర స్మృతి ని కచ్చితంగా అమలు చేస్తామని అన్నారు. అయితే గిరిజనలను మాత్రం ఆ పరిధిలోకి తేమని ఆయన హామీ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే రాబోయే ఐదేళ్లలో జార?ండ్‌ను అత్యంత సంపన్న రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని, జేఎంపీ-కాంగ్రెస్ లూటీ చేసిన సొమ్మును వెనక్కి రప్పిస్తామని, ఖనిజ ఆధారిత పరిశ్రమలు జార?ండ్‌లో ఏర్పాటు చేసి ఇక్కడి ప్రజలను ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లకుండా చేస్తామని, జార?ండ్‌లోని అక్రమ వలసదారులను వెనక్కి పంపిస్తామని స్పష్టం చేశారు. జార?ండ్‌లోని 81 అసెంబ్లీ స్థానాలకు రెండు విడతలుగా నవంబర్ 13, నవంబర్ 23న పోలింగ్ జరుగనుంది. నవంబర్ 23న ఫలితాలు వెలువడతాయి.

## బాలీవుడ్ క్వీన్ కంగనా రనౌత్‌కు ఆగ్రా కోర్టు నోటీసులు..!



ప్రముఖ బాలీవుడ్ నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ చిక్కుల్లోపడ్డారు. రైతులపై అవమానకర వ్యాఖ్యలు చేసిన కేసులో కంగనాకు ప్రత్యేక కోర్టు నోటీసులు జారీ చేసింది. ఆగ్రాలోని రాజీవ్ గాంధీ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రామశంకర్ శర్మ, సీనియర్ న్యాయవాది ఈ ఏడాది సెప్టెంబర్ 11న కంగనాపై కేసు వేశారు. ఆగస్టు 27న పత్రికల్లో కంగనా చేసిన వ్యాఖ్యల ఆధారంగా ఆయన కేసు నమోదు చేశారు. కేంద్రం తీసుకువచ్చిన చట్టాలను వ్యతిరేకిస్తూ నిరసన చేపట్టిన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే బంగ్లాదేశ్ తరహా అశాంతి పరిస్థితులకు దారితీసే అవకాశం ఉండేదంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రైతులు చేపట్టిన పోరాటంలో మృతదేహాలు వేలాడుతూ కనిపించాయని, లైంగిక దాడులు చోటుచేసుకున్నాయని.. సాగు చట్టాలను వెనక్కితీసుకున్నా నిరసనలు కొనసాగేలా విదేశీ శక్తులు, స్వార్థ ప్రయోజనాలను ఆశించే వారు నిరసనలను ప్రోత్సహించారని ఆరోపించారు. బంగ్లాదేశ్‌లో ఏం జరిగిందో ఇక్కడ కూడా జరిగే అవకాశం ఉంది, విదేశీ శక్తులు ఇందుకు కుట్ర పన్నారంటూ ఆరోపించారు. ఈ వ్యాఖ్యలో దుమారం రేపాయి. అదే సమయంలో ఆమె వ్యాఖ్యలపై బీజేపీ నేతలు సైతం ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, కంగనా రనౌత్ దేశంలోని కోట్లాది మంది రైతులను అవమానించారని రామశంకర్ శర్మ ఆరోపించారు. ఆమె రైతులను హంతకులు, రేపిస్టులు, తీవ్రవాదులతో పోల్చిందన్నారు. తాను ఓ రైతు కుమారుడినేనని.. తాను చూడా వ్యవసాయం చేశానన్నారు. కంగనా చేసిన వ్యాఖ్యలతో మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. ఈ సందర్భంగా గతంలో ఆమె చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను సైతం గుర్తు చేశారు. పిటిషన్‌పై విచారణ సందర్భంగా సీనియర్ న్యాయవాది రామశంకర్ శర్మతో పాటు గ్రేటర్ ఆగ్రా బార్ ప్రెసిడెంట్ సీనియర్ న్యాయవాది దుర్గ్ విజయ్ సింగ్ భయ్యా, రామ్‌దత్ దివాకర్, ఆర్ఎస్ మౌర్య, రాకేష్ నౌహ్వార్, బిఎస్ ఫౌజ్దార్, రాజేంద్ర గుప్తా, ధీరజ్, ఉమేష్ జోషి, డాక్టర్ రాజ్ కుమార్ వాదనలు వినిపించారు. ఈ మేరకు వాదనలు విన్న న్యాయస్థానం వ్యక్తిగతంగా హాజరై ఈ నెల 28న తన పక్షాన్ని హాజరుపరచాలని కోర్టు ఆదేశించింది.

## సోషల్ మీడియాలో పోస్టులు... సంచలనాలు

# తాడేపల్లి ప్యాలెస్ నుంచే గైడెన్స్

**విజయవాడ :** వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీందర్ రెడ్డిని పోలీసులు మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ కేసు వివరాలను డీఐజీ కోయా ప్రవీణ్ వివరిస్తూ...రాక్షస జాతి చెందిన వారే ఇటువంటి భాషను వాడతారన్నారు. చంద్రబాబు,పవన్, వారి కుటుంబ సభ్యులపై అత్యంత నీచమైన భాషలో పోస్టులు పెట్టారన్నారు.తాడేపల్లి కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాల మేరకే వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీందర్ రెడ్డి.. అసభ్యకర పోస్టులు పెట్టినట్లు కర్నూలు రేంజ్ డీఐటీ కోయా ప్రవీణ్ తెలిపారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హోంమంత్రి అనిత, ఇతర నేతలపై అసభ్యకర పోస్టుల కేసులో నిందితును అరెస్టు చేసేందుకు పోలీస్ బృందాలు గాలింపు చర్యలు చేపడతున్నాయని డీఐటజీ కోయా ప్రవీణ్ తెలిపారు. చంద్రబాబు, పవన్, అనితపై అనుచిత పోస్టుల కేసులో వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీందర్‌రెడ్డితోపాటు మరో ఇద్దరు నిందితులు సుబ్బారెడ్డి, ఉదయ్‌లను అరెస్టు చేశామన్నారు. వీరిని పోలీసులు మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను డీఐజీ కోయా ప్రవీణ్, కడప ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మీడియాకు తెలిపారు.రాక్షస జాతికి చెందిన వ్యక్తుల తరహాలో చాలా అసహ్యామైన భాషలో చంద్రబాబు, లోకేశ్, పవన్ కుటుంబ సభ్యుల గురించి వర్రా రవీందర్ రెడ్డి పోస్టులు పెట్టారని పోలీసులు తెలిపారు. వర్రా రవీందర్ రెడ్డిని సోషల్ మీడియా అకౌంట్ నుంచి మూడు విధాలుగా పోస్టులు పెడుతున్నారు. వర్రా సొంతంగా కొన్ని పోస్టులు పెడితే..తాడేపల్లి కార్యాలయం నుంచి కొన్ని పోస్టులు, ఎంపీ



అవినాష్ రెడ్డి పీవీ పంపిన కొన్ని పోస్టులు పెట్టారన్నారు. షర్మిల, వైఎస్ సునీతారెడ్డిపై పెట్టిన పోస్టులు అవినాష్ రెడ్డి పీఏ పంపినట్లు గుర్తించామన్నారు. అవినాష్ రెడ్డి పీఏ వాట్సాప్ నెంబర్ నుంచి వర్రా రవీందర్ రెడ్డికి ఈ పోస్టులు వచ్చాయన్నారు. అవినాష్ రెడ్డి చెబుతుంటే ఆయన పీఏ ఈ వివరాలు రాసుకుని...వర్రాకు పంపేవారని తెలిసిందన్నారు. దీనిపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయాల్సి ఉందన్నారు. అలాగే వైఎస్ సునీతారెడ్డి హైదరాబాద్ లో ఫిర్యాదు చేశారని, ఆమె ఏపీలో ఫిర్యాదు చేస్తే ఈ విషయంపై మరింత దర్యాప్తు చేస్తామన్నారు."సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుటుంబ సభ్యులపై నిందితులు వాడిన భాష చాలా అసభ్యకరంగా ఉంది. అరబ్ దేశాల్లో అయితే వీరికి తీవ్ర శిక్షలు ఉంటాయి. వర్రా రవీందర్ రెడ్డి గతంలో భారతి సిమెంట్స్‌లో పనిచేశాడు. ఈ కేసులో అరెస్టైన మరో ఇద్దరు కూడా వైసీపీ సోషల్ మీడియాలో పనిచేస్తున్నారు. డిజిటల్ కార్పొరేషన్ ఉద్యోగులను వైసీపీ అనుకూలంగా వాడుకుని ప్రత్యర్థులపై పోస్టులు పెట్టారని నిందితులు వాంగ్మూలం ఇచ్చారు. వీరిలో కొందరు జడ్జిలకు వ్యతిరేకంగా కూడా పోస్టులు పెట్టారు. ఇలాంటి వారిని 45 మందిని గుర్తించారం. నిందితులపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు పెట్టాం. నిందితులు రాక్షస జాతికి చెందిన వాళ్లలా పోస్టులు పెట్టారు. కుటుంబ సభ్యులు, పిల్లల గురించి అత్యంత నీచమైన భాషలో పోస్టులు పెట్టారు"- డీఐజీ కోయా ప్రవీణ్నిందితులకు 40 యూట్యూబ్ ఛానెళ్లు ఉన్నట్లు గుర్తించామని డీఐజీ ప్రవీణ్ తెలిపారు. నాయకుల ఫొటోలు మార్ఫింగ్ చేసి అనుచితంగా వీడియోలు, పోస్టులు పెట్టేవారన్నారు. వీరికి తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయం నుంచి మార్గనిర్దేశం చేసేవారన్నారు. తాడేపల్లిలోని పీవీఆర్ ఐకాన్ బిల్డింగ్ నుంచి వచ్చిన పోస్టులు వీరు సోషల్ మీడియాలో పెట్టేవారు. సభ్య సమాజం తలదించుకునేలా, చాలా అసభ్యకరమైన పోస్టులు పెట్టేవారన్నారు. మహిళలపై ఇలాంటి పోస్టులు పెట్టిన వారిని రాక్షసజాతికి చెందినవారిగా భావిస్తున్నామని డీఐజీ ప్రవీణ్ అన్నారు. పూర్వం రాక్షసులు మహర్షుల యాగాలను భగ్నం చేసేందుకు రక్తం వేసేవారని, అలాంటి రాక్షస జాతికి చెందిన వారు ఇప్పుడు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారన్నారు.

# రాష్ట్రంలో కొత్తగా 4 డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్స్

-మొదటిపేజీ తరువాయి

మెడికల్ హాల్స్, ఫార్మసీలలో మరింత విస్తృతంగా తనిఖీలు చేయాలని ఆయన సూచించారు. ఫార్మా సంస్థలు ఉన్న చోట అదనంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను నియమించాలన్నారు. ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న అంశంలో ఎలాంటి రాజీ ఉండకూడదన్నారు. డ్రగ్స్‌కు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణకు కలెక్టరేట్లలో కంప్లైంట్ సెల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ మేరకు మంగళవారం, డ్రగ్ కంట్రోల్ అథారిటీ అధికారులు, తెలంగాణ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీజీఎంఎస్ఐడీసీ) అధికారులతో వెంగళరావునగర్‌లోని డీసీఏ ఆఫీసులో మంత్రి రాజ నర్సింహ సమీక్ష సమావేశం నిర్వహించారు.



**ఫిర్యాదు చేయొచ్చు..**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెడిసిన్‌కు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణ, ఆకస్మిక తనిఖీల కోసం స్టేట్ విజిలెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ ఏడాది 21,639 తనిఖీలు నిర్వహించి, 3416 సంస్థలపై(మెడికల్ షాప్స్, మానుఫాక్చరింగ్ యూనిట్స్) యాక్షన్ తీసుకున్నామని డీసీఏ అధికారులు మంత్రికి తెలిపారు. రాష్ట్రంలో డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్ ఒక్కటే ఉందని, దీనివల్ల ఎక్కువ సాంపిల్స్‌ను టెస్ట్ చేయలేకపోతున్నామని అధికారులు మంత్రికి తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో(1956) ప్రారంభమైన ఈ ల్యాబులో నెలకు గరిష్టంగా 400 సాంపిల్స్ మాత్రమే పరీక్షించగలుగుతున్నామని వివరించారు. ఈ ఏడాది ఇప్పటివరకూ 3255 సాంపిల్స్ మాత్రమే టెస్ట్ చేయగలిగామని తెలిపారు. 2014 నాటికి సుమారు 20 వేల మెడికల్ షాపులు ఉంటే, ఇప్పుడు 45 వేలకు పెరిగాయని.. కానీ, గత పదేండ్లలో కొత్తగా డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్స్ రాలేదని, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల సంఖ్యను పెంచలేదన్నారు. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా కొత్త ల్యాబులను ఏర్పాటు చేస్తామని మంత్రి అధికారులకు తెలిపారు. హైదరాబాద్‌లో ప్రస్తుతం ఉన్న ల్యాబ్ ఆధునీకరణ, కొత్తగా 4 ల్యాబుల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

**నిబంధనలు పాటించని వారిపై కొరడా..**

మషల్కర్ కమిటీ సిఫారసులకు అనుగుణంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల సంఖ్యను పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రస్తుతం 71 మంది డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు మాత్రమే ఉన్నారని, కనీసం 150(అడిషనల్‌గా ఇంకో 80 పోస్టులు) మంది అవసరం అని అధికారులు మంత్రికి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి గారితో చర్చించి అవసరమైనమేర పోస్టులు మంజూరు చేయిస్తామని మంత్రి తెలిపారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను వారు పనిచేస్తున్న ఏరియాకే పరిమితం చేయొద్దని, ర్యాండమ్‌గా ఇతర డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల పరిధిలోని సంస్థల్లో తనిఖీలకు పంపించాలని డీజీ కమలాసన్‌రెడ్డిని మంత్రి ఆదేశించారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు, డీఎంహెచ్‌వోలతో కోఆర్డినేట్ చేసుకోవాలన్నారు. మెడిసిన్ ధరలు, నాణ్యత విషయంలో నిబంధనలు ఉల్లఘించే హాస్పిటల్ల సమాచారాన్ని డీఎంహెచ్‌వోలకు అందజేయాలని, ఆయా హాస్పిటళ్లపై క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. హాబిట్ ఫార్మింగ్ డ్రగ్స్‌ను(మత్తును కలిగించే మెడిసిన్) విచ్చలవిడిగా అమ్ముతున్నవారిపై నిఘా పెట్టాలని మంత్రి సూచించారు.

**రోగులకు నాణ్యమైన మందులు..**

ప్రభుత్వ దవాఖాన్లకు పంపిణీ చేసే మెడిసిన్ కొనుగోలు విషయంలో టీజీఎంఎస్ఐడీసీకి అవసరమైన సహకారాన్ని డీసీఏ(డ్రగ్ కంట్రోల్ అథారిటీ) అందించాలని మంత్రి సూచించారు. టీజీఎంఎస్ఐడీసీకి మెడిసిన్ సప్లై చేసే సంస్థల మానుఫాక్చరింగ్ యూనిట్స్‌ను డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు తనిఖీ చేయాలని, ర్యాండమ్ గా మెడిసిన్ శాంపిల్స్ సేకరించి టెస్ట్ చేయాలని ఆదేశించారు. మెడిసిన్ ప్రొక్యూర్‌మెంట్‌కు ముందు తర్వాత కూడా ఈ ప్రక్రియ కొనసాగించాలన్నారు. నిబంధనలు పాటించకపోయినా, నాసిరకం మెడిసిన్ అని తేలినా, ఆయా సంస్థలను బ్లాక్‌లిస్టులో పెట్టాలని సూచించారు. టీజీఎంఎస్ఐడీసీ పరిధిలో ఉండే సెంట్రల్ మెడికల్ స్టోర్స్‌ను కూడా డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు తనిఖీ చేయాలని, అక్కడ మెడిసిన్ సరియైన విధానంలో భద్రపరుస్తున్నారో, లేదో చెక్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌కు వచ్చే పేషెంట్లకు నాణ్యమైన మెడిసిన్ అందించేలా డీసీఏ, టీజీఎంఎస్ఐడీసీ చర్యలు ఉండాలన్నారు. సమావేశంలో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తూ, డీసీఏ డీజీ వివి.కమలాసన్‌రెడ్డి, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ హేమంత్ సహదేవరావు, డీసీఏ జాయింట్ డైరెక్టర్ జి.రాందాన్ తదితరులు పాల్గొన్నారు.

# రౌడీయిజం, గుండాయిజం చేస్తే.. తాట తీస్తాం

-మొదటిపేజీ తరువాయి

పరిగణిస్తోందని తెలిపారు. ఈ దాడి చేసేందుకు 10 రోజుల ముందు నుండి ఎవరు ఎలా ప్లాన్ చేశారో త్వరలో బయట పెడుతామన్నారు.

**ఓ పథకం ప్రకారం దాడి..**

వికారాబాద్ జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని.. ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి వెళ్లారని ఈ సందర్భంగా ఆయన వివరించారు. అయితే పథకం ప్రకారం కొందరు అమాయక రైతులను రెచ్చగొట్టి ఈ దాడి చేయించారని మంత్రి ఆరోపించారు. ఈ ఘటనపై ప్రభుత్వం విచారణ ఇప్పటికే చేపట్టిందని తెలిపారు.

**బీఆర్ఎస్ నేతలపై ఫైర్..**

ఈ అమానుష కాండకు పాల్పడిన కుట్రదారులు ఎవరో విచారణ చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ప్రజాస్వామిక స్ఫూర్తితో ముందుకు వెళ్తుందని చెప్పారు. కానీ అధికారం పోయిందనే ఆక్రోశంతో తమ ప్రభుత్వం మంచి పని చేస్తున్న అడ్డుకుంటున్నారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతల వ్యవహారశైలిని ఈ సందర్భంగా డి. శ్రీధర్ బాబు ఎండగట్టారు.

**అన్ని విషయాలు త్వరలోనే బయటకు వస్తాయి..**

రాష్ట్రాభివృద్ధి కోసం తాము వేసే ప్రతి అడుగులో ఇబ్బంది



పెట్టే ప్రయత్నం అయితే చేస్తున్నారంటూ ప్రతిపక్ష పార్టీల నాయకులపై ఆయన మండిపడ్డారు. జిల్లాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేద్దామంటే బీఆర్ఎస్ నాయకులు అడ్డుకుంటున్నారని విమర్శించారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్‌పై దాడి ఘటన వెనుక ఎవరున్నారో, రాష్ట్రాభివృద్ధి కాకుండా చేయాలని ఎవరు చూస్తున్నారో అన్ని విషయాలు త్వరలోనే బయటపెడుతామన్నారు. అలాగే ఈ దాడి ఘటనలో ఎవరి వైఫల్యమున్నా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**వారసత్వంగా ఇచ్చిన కేసీఆర్..**

ఏ అంశాన్ని రాజకీయం చేయాలనే ఆలోచన తమకు లేదని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు బల్లగుద్ది మరి చెప్పారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఢిల్లీ ఎందుకు వెళ్లారో తమకేం తెలుసునన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలు.. ఆ పార్టీకి ఏటీఎంగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ ఆర్థిక సంక్షోభం సృష్టించారని.. దానిని తమకు వారసత్వంగా ఇచ్చారని ఆయన వ్యంగ్యంగా అన్నారు.

**అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం..**

జార?ండ్, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందని మంత్రి శ్రీధర్ బాబు జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ ఉదయం మాట్లాడితే... బీజేపీ సాయంత్రం మాటాడుతుందంటూ ఎద్దేవా చేశారు. ఈ రెండు పార్టీలు ఒకటై కాంగ్రెస్ పార్టీపై దాడికి దిగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వికారాబాద్‌లోని లగచర్లలో ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటు చేస్తే.. పదివేల మందికి ఉపాధి కలుగు తుందన్నారు. అయితే ప్రజల పేరు చెప్పుకొని బీఆర్ఎస్ నేతలు తెగ బాధ పడుతున్నారంటూ ఆయన వ్యంగ్యంగా అన్నారు.

**జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం..**

జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లపై మంత్రి డి. శ్రీధర్ బాబు స్పందించారు. జర్నలిస్టుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వారి సంక్షేమానికి తాము ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించారు. ఇప్పటికే జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

# రేవంత్ నిన్ను వదలను..

**న్యూఢిల్లీ :** ఢిల్లీ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అమృత్ పథకం అవినీతిపై కేంద్రానికి కేటీఆర్ ఫిర్యాదు చేశారు. మంగళవారం కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మనోహర్ లాల్ కట్టర్‌ను కలిసిన కేటీఆర్.. ముఖ్యమంత్రిగా అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

**చర్యలు ఎందుకు తీసుకోరు..**

అనంతరం కేటీఆర్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ... రాహుల్ గాంధీ క్రోనీ క్యాపటలిజం, అవినీతి గురించి మాట్లాడుతున్నారని.. కొందరు పారిశ్రామికవేత్తలు అధికారవర్గానికి దగ్గరగా ఉండి లక్షల కోట్లు కొల్లగొడుతున్నారని ఆరోపిస్తున్నారు... కానీ కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో సరిగ్గా ఇలాగే జరుగుతోందని తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి ఏటీఎంలా మారిందని ప్రధాని అన్నారని చెప్పారు. అలాగే తెలంగాణలో (రాహుల్-రేవంత్) ట్యాక్స్ వసూలు చేస్తున్నారని కూడా ఆరోపించారన్నారు. "నేను ఆధారాలు తీసుకొచ్చి మీకు అందించాను. అయినా సరే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు" అని కేటీఆర్ ప్రశ్నించారు.

**ఇటు బావమర్దికి.. అటు అల్లుడు కోసం**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వందల కోట్ల రూపాయల కాంట్రాక్ట్‌ను తన సొంత బామ్మర్దికి అప్పగించారని.. రేవంత్ రెడ్డి తన సొంత బామ్మర్దికి అమృత్ పంచి, అల్లుడి కోసం కొడంగల్‌లో ఫార్మా కంపెనీ పెడుతున్నారని.. ప్రజల నుంచి తిరుగుబాటు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తెలంగాణలో ప్రజలను వంచించి ఎన్నికల హామీలు అమలు చేయకుండా మహారాష్ట్ర ఎన్నికల్లో రాహుల్ గాంధీ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ కాంగ్రెస్ కు ఏటీఎం లాగా మారిందని స్వయంగా ప్రధాని ఆరోపించారని.. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ దీనిపై ఎందుకు విచారణ జరపడం లేదని ప్రశ్నించారు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ కింద పొంగులేటి శ్రీనివాసరెడ్డికి 4 వేల కోట్ల పనులు కట్టబెడుతున్నారని... దీనిపై కూడా కేంద్రం విచారణ జరపాలని డిమాండ్ చేశారు.



**హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతినేలా**

పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిబంధనలు ఉల్లంఘించినందుకు పదవిని కోల్పోవాల్సి వస్తుందన్నారు. మహారాష్ట్ర, తెలంగాణ సరిహద్దుల్లో కేంద్ర ఎన్నికల సంఘం మరిన్ని చెక్ పోస్టులు పెట్టాలని... తెలంగాణ నుంచి మహారాష్ట్ర ఎన్నికలకు డబ్బులు వెళుతున్నాయని ఆరోపించారు. బీజేపీ ఎంపీలు ఒక్కరు కూడా తెలంగాణ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎందుకు నోరు విప్పడం లేదని నిలదీశారు. రేవంత్ రెడ్డి అనుభవరాహిత్యం వల్ల తెలంగాణ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు నాలుగు కార్పోరేషన్లుగా విభజించాలని చూస్తున్నారని కేటీఆర్ ఫైర్ అయ్యారు. కాగా.. అధికార దుర్వినియోగం, అవినీతి నిరోధక చట్టాలను ఉపయోగించి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రిని కేటీఆర్ కోరారు. అర్హత లేకపోయినా సీఎం బావమరిది శోధా కంపెనీకి రూ. 1,137 కోట్ల పనులు అప్పగించారని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రికి ఫిర్యాదు చేశారు. రేవంత్ రెడ్డి తన బావమరిదికి కేటాయించిన పనులపై పారదర్శకంగా విచారణ జరిపించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

అమృత్ పేరుతో బావమరిదికేమో అమృతం పంచి...కొడంగల్ వాసులకు మాత్రం విషం పంచుతానంటే ప్రజలు తిరగబడ్డారు. మీ అల్లుడు గారి ఫార్మా కంపెనీ కోసం మీరు కొడంగల్ ను బలి పెట్టే పనిచేస్తున్నారు. అందుకే ప్రజలు తిరగబడ్డారు. రుణమాఫీ, రైతుబంధు, ఫించన్ల పెంపు, తులం బంగారానికి మాత్రం పైసలు లేవు. కానీ సిగ్గు లేకుండా మహారాష్ట్ర ఎన్నికల్లో రూ. 300 కోట్లు పెట్టి ప్రకటనలు ఇచ్చేందుకు పైసలు ఉన్నాయి. తెలంగాణ ప్రజల సొత్తు మీ అబ్బ సొత్తు, మీ రాహుల్ గాంధీ సొత్తు అన్నట్లు...చేయని పనులను చేసినట్లు ప్రకటనలు ఇచ్చుకున్నారు. రాహుల్ గాంధీయేమో తెలంగాణలో మహిళలకు రూ. 2500 ఇస్తున్నామంటున్నారు. ఒక్క మహిళకైనా రూ. 2500 ఇచ్చినట్లు రాహుల్ గాంధీ నిరూపిస్తారా? మహారాష్ట్ర ఎన్నికల్లో గెలిచేందుకు తెలంగాణలో చేయని పనులు చేస్తున్నామని అబద్దాల మీద అబద్దాలు చెబుతున్నారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ మాట్లాడితే క్రోనీ క్యాపిటలిజం గురించి మాట్లాడాతారు. కానీ తెలంగాణలో ఆయన పార్టీ ముఖ్యమంత్రే పెద్ద ఎత్తున ప్రాజెక్ట్‌లను క్రోని క్యాపిటలిజం చేస్తూ తన వారికి అప్పగిస్తున్నారు. నెల రోజుల క్రితమే అమృత్ టెండర్లకు సంబంధించి తెలంగాణలో జరిగిన స్కామ్ కు సంబంధించి వివరాలతో కేంద్ర మంత్రికి లెటర్ రాయటం జరిగింది. అమృత్ స్కీం లో భాగంగా తెలంగాణలో దాదాపు రూ. 8,888 కోట్ల పనులకు టెండర్లను పిలిచారు. దీనికి సంబంధించి రాహుల్ గాంధీ, అదే విధంగా బీజేపీ నేతలకు ప్రశ్నించేందుకు ఢిల్లీకి వచ్చాను. బీజేపీ నేతలు మాట్లాడితే క్రోనీ క్యాపిటలిజం అని అంటుంటారు. మరి దీనిపై ఏం చర్యలు తీసుకుంటారు. ఈ స్కామ్ కు సంబంధించిన పూర్తి వివరాలతో నేను కేంద్రమంత్రికి నిన్న వివరాలను అందజేశాను. ఈ స్కామ్ కు సంబంధించి పూర్తి పారదర్శక విచారణ జరిపి అక్రమాలు జరిగితే వెంటనే టెండర్లను రద్దు చేయాలి. అవసరమైతే సీవీసీ గానీ ఇంకా ఏ సంస్థలతో విచారణ జరిపిస్తారో జరిపించండని అన్నారు.

## తెలంగాణ సీఎం వచ్చి అబద్ధాలు చెప్పాడు



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహారాష్ట్రకు వచ్చి అబద్ధాలు చెప్పారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. ఈరోజు ముంబైలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కిషన్ రెడ్డి, ఆ తర్వాత మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ చెప్పిన మోసాలను వెల్లడించేందుకే తాను మహారాష్ట్రకు వచ్చానన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 99 శాతం హామీలు నెరవేర్చలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందని మండిపడ్డారు. అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. ఇచ్చిన ఏ హామీని అమలు చేయలేదన్నారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో కాంగ్రెస్ ప్రజలను మభ్యపెట్టిందన్నారు. యువత, రైతులు, మహిళలు, కార్మికులు, ఉద్యోగులు ఇలా అందరూ మోసపోయారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జోడీ తెలంగాణ ప్రజలను ఎలా మోసం చేశారో, అదే తరహాలో మహారాష్ట్రలో కూడా ప్రజల్ని మభ్యపెట్టాలని చూస్తున్నారన్నారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాలు కాంగ్రెస్ పార్టీకి ఏటీఎంగా మారాయని ఆరోపించారు. 'ఆర్ఆర్' ట్యాక్స్ పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా తెలంగాణ నుంచి తెచ్చి మిగిలిన చోట్ల ఖర్చు పెడుతున్నారన్నారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని, అప్పులు కట్టవద్దని చెప్పి... ఇప్పుడు వారిని మోసం చేశారని మండిపడ్డారు. ఒక్క ఇందిరమ్మ ఇంటికి శంకుస్థాపన చేయలేదు... కానీ హైదరాబాద్‌లో మాత్రం మూసీ పేరుతో దశాబ్దాలుగా ఉంటున్న వారిని గెంటి వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్ నేతలు మహారాష్ట్రకు వచ్చి అమలు చేశామని చెప్పడం విడ్డూరమన్నారు. గ్రూప్ పరీక్షల నోటిఫికేషన్ ఇస్తామని చెప్పి జాబ్ క్యాలెండర్ విడుదల చేశారని... కానీ ఒక్క నోటిఫికేషన్ రాలేదన్నారు. తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ మహారాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకు సిద్ధపడిందని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ అభివృద్ధి చేసిందని నిరూపిస్తానంటే ముంబై ప్రెస్ క్లబ్ ఎదుట తాము చర్చకు సిద్ధమని సవాల్ చేశారు. పదేళ్ల పాటు తెలంగాణను బీఆర్ఎస్ లూటీ చేస్తే... ఇప్పుడు కాంగ్రెస్ చేస్తోందన్నారు.

## పల్లెల్లో స్థానిక సందడి

-మొదటిపేజీ తరువాయి

వార్డులనుంచి అభ్యర్థులను బరిలో దింపేందుకు ప్రధానరాజకీయ పార్టీలు కసరత్తు చేస్తున్నాయి. అదే విధంగా ఏ సమయంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసినా సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారయంత్రాంగం సైతం సిద్ధ మవుతున్నట్లు అధికారులు తెలుపుతున్నారు.

**రిజర్వేషన్లపై ఉత్కంఠ.**

పంచాయతీ ఎన్నికలతోపాటు స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికలను ప్రభుత్వం సంక్రాంతి పండుగ లోపు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు ఇటీవల మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. దీంతో పాటు ప్రభుత్వం కులగణన సర్వే చేపడుతోంది. ఈ సర్వే ఆధారంగా బీసీ రిజర్వేషన్లు నిర్ణయించనుంది. ఈ ప్రక్రియ పూర్తికాగానే పంచాయతీ ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్లు చేపట్టనున్నట్లు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. దీంతో పంచాయతీ రిజర్వేషన్లు ఎలా ఉండబోతున్నాయి అన్నదానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

**ప్రజల్లోకి ఆశావాహులు:**

త్వరలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగే అవకాశం ఉండడంతో సర్పంచ్‌గా పోటీ చేయాలనుకునే ఆశావాహులు ప్రజల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇందుకోసం ఆశావహులు ప్రజల్లోనే ఉంటూ గ్రామాల్లో చిన్నాచితక శుభ, అశుభ కార్యక్రమాలకు హాజరవుతూ ప్రజల దృష్టిని ఆకర్షించే ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా తాము పోటీల్లో ఉంటామనే సంకేతాలు ఇస్తున్నారు. కొన్నిచోట్ల ప్రజల్లో పేరున్న తాజామాజీలు మళ్లీ ప్రజల మధ్యే ఉంటుండగా మరికొన్ని చోట్ల అధికారపార్టీకి చెందిన నాయకులు ప్రభుత్వం తమదేని తాము ఉంటేనే పనులు అవుతాయని ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నాలు చేస్తున్నారు. ఒక్కోగ్రామంలో నలుగురైదుగురు ప్రయత్నాలు చేస్తున్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రెండు పర్యాయాలు జరిగిన ఎన్నికల్లో అదే పార్టీకి చెందిన సర్పంచ్ లే 90శాతం నెగ్గారు. ప్రస్తుతం కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉండడంతో ఈ సారి తమను ఆదరిస్తారని కాంగ్రెస్ శ్రేణులు ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాయి.

## ఇక దబిడి...దబిడే

-మొదటిపేజీ తరువాయి




7వ తేదీ నాటికి ఏడాది పూర్తి చేసుకుంటుంది. అప్పటినుంచి దద్దరిల్లిపోవాల్సిందేనంటోంది బీఆర్ఎస్. అధికార పార్టీ వైఫల్యాలపై మరింత బలంగా పోరాడాలని ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. ఆందోళనలు, సభలు, సమావేశాలతో ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే ప్లాన్ చేస్తోంది. ఆరు గ్యారెంటీలు.. 420 హామీల కథేంటని ఇప్పటికే..అధికార పార్టీని కార్నర్ చేస్తోంది బీఆర్ఎస్. ఓవైపు కేటీఆర్..మరోవైపు హరీశ్‌రావు..పార్టీ ఎమ్మెల్యేలు ప్రెస్ మీట్లు పెడుతూ ఎప్పటికప్పుడు ప్రభుత్వ వైఫల్యాలపై గళం వినిపిస్తున్నారు. అయితే పూర్తిస్థాయి ఆందోళనలకు బీఆర్ఎస్ రెడీ అవుతోన్నట్లు తెలుస్తోంది. రుణమాఫీ, 4 వేల పెన్షన్, మహిళలకు నెలకు 2500, ఉద్యోగాల భర్తీపై గట్టిగనే పోరాడాలని ఫిక్స్ అయ్యారట. డిసెంబర్ 7నాటికి రేవంత్ సర్కార్ ఏర్పడి ఏడాది అవుతుందని అప్పటి నుంచి అసలు సీన్ ఏంటో చూపిస్తామంటున్నారు గులాబీ నేతలు. బాస్ కూడా రంగంలోకి దిగుతారని..అప్పుడు అధికార కాంగ్రెస్‌కు ఆందోళనల రుచేంటో చూపిస్తామంటున్నారు. ప్రజల సమస్యలపై ప్రజాక్షేత్రంలోనే ఉండేందుకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోంది బీఆర్ఎస్. 11 నెలలుగా ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్న గులాబీ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఓ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టేందుకు రెడీ అవుతున్నట్లు సమాచారం. ఏడాది కాలంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ సంవత్సరికం పేరుతో సభ నిర్వహించాలన్న యోచనలో గులాబీ పార్టీ ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ వైఫల్యాలపై ప్రత్యేకంగా పాటలు కూడా సిద్ధం చేయిస్తున్నట్లు సమాచారం. మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో సాంస్కృతిక బృందం పాటల రూపకల్పనలో నిమగ్నమై ఉన్నట్లు తెలుస్తోంది.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు..వాటి అమలు, ప్రభుత్వం తీరును ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్లాన్ రెడీ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఉద్యమ సమయంలో మాదిరిగానే ఇప్పుడు కూడా సాంస్కృతిక బృందాలతో ప్రత్యేకంగా వీడియోలు రూపొందించే పనిలో గులాబీ నేతలు ఉన్నట్లు చెబుతున్నారు. షార్ట్ ఫిలిమ్స్ రూపొందించి ప్రభుత్వం ఏయే రంగాల్లో విఫలమైందో వివరించే ప్రయత్నం చేస్తున్నారట. బీఆర్ఎస్ హయాంలో వ్యవసాయం రంగం ఎలా ఉండే..ఇప్పుడెలా ఉంది.? ఐటీ పరిస్థితి ఏంటి.? ప్రభుత్వ పథకాల అమలు ఎలా ఉంది.? రియల్ ఎస్టేట్, కన్‌స్ట్రక్షన్ ఫీల్డ్‌లో ప్రభుత్వ వైఫల్యాలు ఎలా ఉన్నాయి..ఇలా అన్ని అంశాలు ప్రజలకు అర్థమయ్యేలా సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రచారం చేయబోతున్నారట. అందుకోసం ఇప్పటికే వ్యూహాలను సిద్ధం చేసి పెట్టినట్లు సమాచారం. రెండు విడతల బీఆర్ఎస్ పాలనను వివరిస్తూ? ప్రస్తుత ప్రభుత్వ విధానాలు ఎండగట్టే విధంగా కార్యాచరణను రెడీ చేసినట్లు చెబుతున్నారు. కాంగ్రెస్ వన్ ఇయర్ పాలనపై బిగ్ ప్రొటెస్ట్ చేపట్టి..ఆ తర్వాత మరింత దూకుడుగా వెళ్లాలని గులాబీ పార్టీ భావిస్తోంది.

# సంపాదకీయం

## న్యుమోనియా ప్రాణాంతకం!

2021లో న్యుమోనియా అంటువ్యాధితో 2.2 మిలియన్లు మరణించగా అందులో 5.02 లక్షల మంది పిల్లలు ఉన్నారు. ఐదేళ్ల లోపు వయసున్న పిల్లల అధిక మరణాలకు కారణమైన వ్యాధి న్యుమోనియా. కోవిడ్-19 కారణంతో మరో 10 మిలియన్లు కూడా అదనంగా మరణించినట్లు గణాంకాలు తెలియజేస్తున్నాయి. అధిక ప్రాణాలను గైకొంటున్న వ్యాధుల్లో న్సుమోనియా ప్రధానమైనదని తేలింది. వాతావరణ ప్రతికూల మార్పులు, గాలి కాలుష్యం కోరలు చాచడంతో శ్వాస వ్యవస్థ, ఊపిరితిత్తుల సమస్యలు ఉత్పన్నం కావడం, న్యుమోనియా మహా విపత్తు వస్తుందనే భయం కూడా ఉందని, మిలియన్ల జనులు న్యుమోనియా సోకే ప్రమాదపు అంచున ఉన్నారని వైద్యులు అంచనా వేస్తున్నారు. న్యుమోనియా వ్యాధి ఐదేండ్ల లోపు పిల్లలకు, వృద్ధులకు వస్తుంది. టీకాలు వేయించుకోని వారు, పోషకాహారలోపాలు, ఇంట్లో వంట చెరుకు వాడే వారు, కలుషిత గాలి పీల్చే పెద్దలు, పొగ త్రాగే దురలవాటు ఉన్న వారు అధికంగా న్యుమోనియా బారిన పడే ప్రమాదం ఉంటుంది. న్యుమోనియా వ్యాధి తీవ్రత, ప్రమాదాన్ని గుర్తించిన అంతర్జాతీయ సమాజం 2009 నుంచి ప్రతి ఏట 12 నవంబర్ రోజున "ప్రపంచ న్యుమోనియా దినం" పాటిస్తూ ఆ వ్యాప్తి పట్ల కనీస అవగాహన కల్పించడం జరుగుతోంది. బ్యాక్టీరియా, వైరస్ లేదా ఫంగీ సంక్రమణ కారణంగా తాపజనక శ్వాస రుగ్మత (ఇన్ఫ్లమేటరీ రెస్పిరేటరీ డిసార్డర్) లేదా న్యుమోనియా వ్యాధి అంటుకుంటుంది. ఈ సూక్ష్మజీవులు ఊపిరితిత్తుల్లో చేరి "ఎల్వియోలి" అనే భాగంపై ప్రభావాన్ని చూపి న్యుమోనియాకు దారి తీస్తుంది. దీని వల్ల ఊపిరితిత్తుల్లో నీరు చేరి శ్వాస తీసుకోవడం ఇబ్బంది అవుతుంది. బలహీన వ్యాధినిరోధకశక్తి కలిగిన పిల్లలు, వృద్ధులకు న్యుమోనియా సోకి ప్రాణాంతకంగా కూడా మారవచ్చు. ప్రపంచ న్యుమోనియా దినం -2024 థీమ్‌గా "ప్రతి శ్వాస ముఖ్యమే : న్యుమోనియాను మార్గంలోనే ఆపేద్దాం(ఎవ్రీ బ్రీత్ కౌంట్స్ : స్టాప్ న్యుమోనియా ఇన్ ఇట్స్ ట్రాక్)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. న్యుమోనియా నివారించదగిన అంటు వ్యాధి. వ్యాధిగ్రస్థులు తుమ్మడం, దగ్గడం, ముక్కు చీదడం లాంటి సందర్భాల్లో మరొకరికి సంక్రమిస్తుందని తెలుసుకోవాలి. పిల్లల్లో బ్యాక్టీరియా కారణ స్ట్రెప్టోకోకల్ న్యుమోనియా అతి ప్రధానమైనది. దాని తర్వాత హిమోఫిలస్ ఇన్ఫ్లుయెంజా రెండవ ప్రధానమైనది. న్యుమోనియాలో రెస్పిరేటరీ సిన్సిటియల్ వైరస్ వ్యాధి వైరస్ వర్గంలో ముఖ్యమైనది. న్యుమోనియా వ్యాధికి చికిత్స కూడా అందుబాటులో ఉన్నది. ప్రపంచ న్యుమోనియా దినం వేదికగా ప్రభుత్వాలు, వైద్య ఆరోగ్య శాఖ, ఎన్‌జిఓలు, ఇతర సంస్థలు కలిసి న్యుమోనియా పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, రోగగ్రస్థులకప చికిత్సా పద్ధతులు వివరించడం మంచి ఫలితాలను ఇస్తాయి. న్యుమోనియాను తొలిదశలో గుర్తించడం, చికిత్స తీసుకోవడం, నివారణ మార్గాలను తెలుసుకోవడం లాంటి అంశాలను గుర్తుంచుకోవాలి. ప్రపంచ ఆరోగ్య సంస్థ వివరాల ప్రకారం ప్రతి ఏట 14 లక్షల పిల్లలు న్యుమోనియా సోకి చనిపోవడం, పిల్లల మరణాల్లో 18 శాతం వరకు న్యుమోనియా కారణం కావడం గమనార్హం. యూనిసెఫ్ వివరాల ప్రకారం ప్రతి 39 సెకన్లకు ఒక పిల్లవాడు న్యుమోనియాతో మరణిస్తున్నాడు. వృద్ధుల్లో న్యుమోకోకల్ న్యుమోనియా అధికంగా సోకుతుంది. న్యుమోసిస్టిక్ జిరోవెస్సీ వ్యాధి ఫంగస్ సోకడంతో వస్తుంది. గాలి కాలుష్యం, స్మోకింగ్ వల్ల 16 లక్షల వృద్ధులు మరణిస్తున్నారు. డబ్ల్యూహెచ్ఒ, యూనిసెఫ్‌లు సంయుక్తంగా న్యుమోనియా, డయేరియా వ్యాధుల కట్టడికి గ్లోబల్ ఆక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నారు. ఐదేళ్ల లోపు పిల్లలు, 65 ఏండ్లు దాటిన వృద్ధులు, దీర్ఘకాలిక అనారోగ్యాలతో బాధపడుతున్న రోగులు, పర్యావరణ కాలుష్య ప్రాంతాల్లో నివసిస్తున్న జనులు, హెచ్ఐవి/క్యాన్సర్ లాంటివి సోకిన వ్యాధిగ్రస్థులు న్యుమోనియా ప్రమాదంలో పడే అవకాశాలే ఎక్కువ. టీకాలు వేయించడం, పోషకాహారం అందిచడం, గాలి కాలుష్యాన్ని తగ్గించడం వల్ల న్యుమోనియా వ్యాధి తీవ్రత తగ్గుతుంది. ఆంటీబ్యాక్టీరియల్, అంటీ వైరల్, ఆంటీ ఫంగల్ ఔషధాలతో న్యుమోనియా కట్టడి జరుగుతుంది. భౌతిక దూరాలు పాటించడం, మాస్కులు ధరించడం, పబ్లిక్ పిరజేశాల్లో ఉమ్మి వేయకుండా ఉండడం, దగ్గినపుడు లేదా తుమ్మినపుడు కండువా కప్పుకోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, గాలి కాలుష్యాన్ని కట్టడి చేయడం, నదుల్ని కలుషితం కాకుండా చూసుకోవడం లాంటి పలు దాగ్రత్తలు న్యుమోనియా కేసులను తగ్గిస్తాయి. పిల్లలకు, పెద్దలకు అతి ప్రమాదకరమైన అంటు వ్యాధిగా నిలిచిన న్యుమోనియా పట్ల సరైన అవగాహన పెంచుకొని అలాంటి ప్రాణాంతక రుగ్మతకు చరమగీతం పాడదాం, న్యుమోనియా కానరాని భారతాన్ని నిర్మించుకుందాం.

# తెలంగాణ విప్లవ తేజం కాళోజీ



'ఏ భాష నీది ఏమి వేషమురా,
ఈ భాష ఈ వేషమెవరి కోసమురా,
ఆంగ్లమందున మాటలనగానే
ఇంత కుల్కెదవెందుకు రా,
తెలుగు వాడివై తెలుగు రాదనుచు,
సిగ్గులేక ఇంక చెప్పుటెందుకురా
అన్య భాషలు నేర్చి ఆంధ్రమ్ము రాదంచు, సకిలించు ఆంధ్రుడా చావ వెందుకురా'!...

పరభాషలపై మోజుతో మాతృ భాషను విస్మరించే వారిని కాళోజీ కంటే గొప్పగా హెచ్చరించిన వారెవరూ లేరనేది వాస్తవం. అందుకే ఆయన జయంతి 'తెలంగాణ భాషా దినోత్సవం' అయింది. ఎక్కడో మరాఠాల కుటుంబంలో పుట్టి, వరంగల్‌కు వచ్చి స్థిరపడి 'నాది బడి పలుకుల భాష కాదు.. పలుకు బడుల భాష.. నా మాతృభాష తెలుగు' అని ఎలుగెత్తిన పోరాట యోధుడు. భయం అనేది ఎరుగని కలం వీరుడు కాళోజీ. ఆయన తుపాకీ గుండ్లకు ఎదురు నిలిచాడు. ఎన్నో సార్లు నిజాం ప్రభుత్వం కాళోజీని వరంగల్లు నుంచి బహిష్కరించింది. "నా గురించి చెప్పు కోవాలంటే ఎక్కడ అన్యాయం జరిగినా ప్రతిఘటిస్తు వచ్చిన, అన్ని ఉద్యమాల్లో ధైర్యంగా పాల్గొన్న, ఎక్కడ అక్రమం జరిగినా దాన్ని ధిక్కరిస్తూ గేయమో, కథో రాసిన. నా గేయాలలో తొంభై ఐదు శాతం ఉద్యమాలపై రాసినవే. అవన్నీ గేయ రూపంలో ఉన్న స్టేటుమెంట్లే." అలాంటి కలం వీరుడిని జ్ఞాపకం చేసుకుని నివాళులు అర్పించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. రఘువీర్ నారాయణ్ లక్ష్మీకాంత్ శ్రీనివాసరాం రాజా కాళోజీ (సెప్టెంబరు 9, 1914 - నవంబరు 13, 2002) "కాళోజీ నారాయణ రావు లేదా కాళోజీ లేదా కాళన్న" గా సుపరిచితులు. ఆయన తెలంగాణ ప్రజల ప్రతీ ఉద్యమం యొక్క ప్రతిధ్వనిగా కొనియాడ బడతాడు. ఆయన రాజకీయ సాంఘిక చైతన్యాల సమాహారం. కవిత్వం రాసినా, హక్కులడిగినా, ఉద్యమం నడిపినా, ప్రజా వాణికి ప్రతిధ్వనిగా నిలిచాయన. మొత్తంగా తెలంగాణ జీవిత చలన శీలి కాళోజి. ఆజన్మాంతం తెలంగాణ ప్రజల అన్యాయాల గురించే తపించిన మహనీయుడు, వైతాళికుడు కాళోజి. నిజాం దమన నీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకి వ్యతిరేకంగా ఆయన తన కలం ఎత్తాడు. ఆయన స్వాతంత్ర్య సమర యోధుడు, తెలంగాణా ఉద్యమ కారుడు. ఆయన 1992లో భారతదేశ అత్యున్నత పురస్కారం పద్మ విభూషణ్ పొందాడు. ఆయన జన్మదినాన్ని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా చేసి గౌరవించింది. వరంగల్ లో నెలకొన్న వైద్య విద్యాలయానికి ఆయన పేరు పెట్టబడింది. 'అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి...అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తిప్రాప్తి. అన్యాయాన్నెదిరించిన వాడే నాకారాధ్యుడు' అని సగర్వంగా ప్రకటించి ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు. ఆయన 1914, సెప్టెంబరు 9 న (కర్ణాటక) రాష్ట్రం, బీజాపూర్ జిల్లా లోని రట్టిహళ్లి గ్రామంలో జన్మించాడు. తల్లి రమాబాయమ్మ, కన్నడిగుల ఆడ పడుచు. తండ్రి కాళోజీ రంగారావు మహారాష్ట్రీయుడు. కాళోజీ తెలుగు, ఉర్దూ, హిందీ, మరాఠీ, కన్నడ, ఇంగ్లీషు భాషల్లో రచయిత గా ప్రఖ్యాతి గాంచాడు. రాజకీయ వ్యంగ్య కవిత్వం వ్రాయడంలో కాళోజీ దిట్ట. 'నా గొడవ' పేరిట సమకాలీన సామాజిక సమస్యలపై నిర్మొహ మాటంగా, నిక్కచ్చిగా, కటువుగా స్పందిస్తూ పాలకులపై అక్షరాయుధాలను సంధించి ప్రజాకవిగా కీర్తిగడించాడు. తెలంగాణ ప్రజల ఆర్తి, ఆవేదన, ఆగ్రహం ఆయన గేయాల్లో రూపు కడతాయి. నిజాం దమన నీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకు వ్యతిరేకంగా కలం, గళం ఎత్తిన ఈ శతాబ్దపు మేటి కవి కాళన్న. బీజాపూర్ నుంచి వరంగల్ జిల్లాకు తరలివచ్చిన కాళోజీ కుటుంబం మడికొండలో స్థిరపడింది. ప్రాథమిక విద్యానంతరం హైదరాబాదు పాతబస్తీలోని చౌమహల్ న్యాయ పాఠశాలలో కొంతకాలం చదివిన కాళోజీ, అటు తరువాత సిటీ కాలేజీలోనూ, హన్మకొండ లోని కాలేజియేట్ ఉన్నత పాఠశాల లోనూ చదువు కొనసాగించి మెట్రిక్యులేషను పూర్తిచేశాడు. 1939 లో హైదరాబాదు లో హైకోర్టుకు అనుబంధంగా ఉన్న న్యాయ కళాశాల నుంచి న్యాయ శాస్త్రంలో పట్టా పొందాడు. 1930 నుంచే కాళోజీ గ్రంథాలయ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నాడు. తెలంగాణలోని ప్రతి గ్రామంలో ఒక గ్రంథాలయం ఉండాలన్నది కాళోజీ ఆకాంక్ష. సత్యాగ్రహోద్యమంలో పాల్గొని 25 సంవత్సరాల వయసులో జైలుశిక్ష అనుభవించాడు. నిజామాంధ్ర మహాసభ, హైదరాబాదు స్టేట్ కాంగ్రెసుతో కాళోజీ అనుబంధం విడదీయ రానిది. 1940 లో రుక్మిణీబాయితో వివాహం జరిగింది. మాడపాటి హనుమంతరావు, సురవరం ప్రతాపరెడ్డి, జమలాపురం కేశవరావు, బూర్గుల రామకృష్ణా రావు, పి.వి.నరసింహారావు వంటి వారితో కలిసి కాళోజీ అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాడు. విద్యార్థి దశలోనే నిజాం ప్రభుత్వ నిషేధాజ్ఞలను ఉల్లంఘించి వరంగల్లులో గణపతి ఉత్సవాలు నిర్వహించాడు. తెలంగాణలో అక్షరజ్యోతిని వ్యాపింప జేయాలన్న తపనతో ఆంధ్ర సారస్వత పరిషత్తును స్థాపించిన ప్రముఖుల్లో కాళోజీ ఒకడు. రజాకార్ల దౌర్జన్యాన్ని ప్రతిఘటిస్తూ 1945 లో పరిషత్తు ద్వితీయ మహా సభలను దిగ్విజయంగా నిర్వహించడంలో కాళోజీ ప్రదర్శించిన చొరవ, ధైర్య సాహసాలను ఆయన అభిమానులు ఇప్పటికీ గుర్తు చేసు కుంటారు. వరంగల్ కోటలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడానికి ప్రయత్నించి నందుకు ఆయనకు నగర బహిష్కరణ శిక్ష విధించారు. స్వరాజ్య సమరంలో పాల్గొని ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులు బహిష్కరణకు గురైనప్పుడు, వారిని నాగపూర్ విశ్వ విద్యాలయంలో చేర్పించి ఆదుకోవడంలో కాళోజీ పాత్ర అనన్యం. 1953 లో తెలంగాణ రచయితల సంఘం ఉపాధ్యక్షుడుగా ఎన్నికయ్యాడు. 1958 లో ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి శాసన మండలి సభ్యునిగా ఎన్నికై, 1958 నుండి 60 వరకు పనిచేసారు. రెండేళ్లు ఏ పార్టీకి చెందని స్వతంత్ర సభ్యుడిగా ఉన్నాడు. ఆయన "ఆంధ్ర సారస్వత పరిషత్" వ్యవస్థాపక సభ్యుడు మరియు ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడెమీలో సభ్యుడు. ఆయన తెలంగాణ రచయితల సంఘం అధ్యకునిగా, 1957-61 కాలంలో గ్లోసరీ కమిటీ సభ్యునిగా ఉన్నారు. 1977లో సత్తుపల్లి (ఖమ్మం జిల్లా) నుండి స్వతంత్ర అభ్యర్థిగా నాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు పై పోటీ చేశాడు, కానీ ఓడి పోయాడు. కాకతీయ విశ్వ విద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయగా, భారత ప్రభుత్వం పద్మ విభూషణ్ అవార్డుతో సత్కరించింది. 'హింస తప్పు, రాజ్యహింస మరీ తప్పు' అంటూ "సామాన్యుడే నా దేవుడు" అని ప్రకటించిన కాళోజీ 2002 నవంబరు 13 న తుదిశ్వాస విడిచాడు. ఆయన మరణా నంతరం ఆయన పార్థివ శరీరాన్ని కాకతీయ మెడికల్ కళాశాలకు అంద జేసారు. 1992లో పద్మ విభూషణ్ - భారత రెండవ అత్యున్నత పురస్కారం, 1972 లో తామ్రపత్ర పురస్కారంబీ 1968లో "జీవన గీత" రచనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే అనువాద పురస్కారంబీ బూర్గుల రామకృష్ణా రావు మెమోరియల్ మొదటి పురస్కారంబీ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చే 1981లో సత్కారంబీ "ప్రజాకవి" బిరుదుబీ ఆంధ్ర ప్రదేశ్ లో అనేక సాహితీ సంఘాలచే సన్మానాలుబీ రామినేని ఫౌండేషన్ అవార్డుబీ గాడిచర్ల ఫౌండేషన్ అవార్డుబీ కాకతీయ విశ్వ విద్యాలయంవరంగల్ వారు 1992 లో డాక్టరేట్‌బీ 1996లో సహృదయ సాహితీ విశాఖ వారి గురజాడ అవార్డుబీ 1996లో కళసాగర్ మద్రాస్ వారి విశిష్ట పురస్కారం పొందారు. ఆయన మరాఠీ, ఇంగ్లీషు, ఉర్దూ భాషల్లో పండితుడు. ఎన్నో ఇతర భాషా గ్రంథాలను తెలుగులో అనువదించాడు. 1943 లోనే ఆయన కథల్ని "కాళోజీ కథలు" పేరుతో అప్పట్లో హైదరాబాదులో ఆంధ్ర పబ్లిషింగ్ కంపెనీకి చెందిన అణా గ్రంథమాల సంస్థ తన సద్నాలుగో ప్రచురణగా ప్రచురించింది. ఆంధ్ర జనసంఘం, ఆంధ్ర సారస్వత పరిషత్తు, ఆంధ్ర మహాసభ, తెలంగాణ రచయితల సంఘం సంస్థల నిర్మాణలలో కాళోజి భాగం ఉంది. పాములపర్తి నరసింహారావు లాంటి ఎందరికో ఆయన సాహిత్యంలో, రాజకీయాల్లో మార్గదర్శనం చేశాడు. విశాలాంధ్ర సమస్యలు గమనించి ఆయన 1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కలిశాడు. అన్ని సందర్భాలలో అసలుసిసలైన తెలంగాణ వాదిగా జీవించాడు. పర భాషా జ్ఞానాన్ని సంపాదించు కోవడం అవసరమే. కానీ, ఆ సాకుతో అమ్మ లాంటి మన భాషను నిర్లక్ష్యం చేయడం ఎంత తప్పు. నేటి తరం. తెలుగు పదాలనే మర్చిపోతోంది. ఈ పరిస్థితి పోవాలి. మన తేట తెలుగు భాషకు పూర్వ వైభవం రావాలి అని పరితపించాడు. తెలంగాణ పలుకు బడితో ప్రజల మాట, వ్యధలను ఆయన వ్యక్తం చేసిన తీరు అమోఘం. అందరికీ ఆదర్శ ప్రాయం. కాళోజీ జయంతి సెప్టెంబర్ 9 ని "తెలుగు మాండలిక భాషా దినోత్సవం" గా జరుపు కోవడం సమంజసం.

# అసమాన ప్రతిభాశాలి వెంకట సుబ్బన్న




కడప వెంకటసుబ్బన్న. తెలుగు సాహిత్యంలో అసమాన ప్రతిభాశాలి. అవధాన ప్రక్రియలో అందె వేసిన చేయి. సహస్రాధిక అవధాన కార్యక్రమ నిర్వహణా దురందరులు. అవధానాలు మాత్రమే కాక, పురాణ ప్రబందా లను అలవోకగా రచించిన సవ్యసాచి. సి.వి. సుబ్బన్న.(కడప వెంకట సుబ్బన్న) అద్భుతమైన ప్రతిభ, అనన్య సామాన్యమైన వ్యుత్పత్తి, అసాధారణమైన అభ్యాసం కలిగిన శతావధాని. వర్ణన, సమస్యా పూరణం, వ్యస్తాక్షరి, న్యస్తాక్షరి, నిషేధాక్షరి మొదలైనా ఏ అంశాన్నయినా అలవోకగా నిర్వహించగలిగిన సరస్వతీ పుత్రుడు. వెయ్యికి పైగా అవధానాలు నిర్వహించిన ఘనత ఆయనదే. సుబ్బన్న కడప జిల్లా ప్రొద్దుటూరు లో నవంబరు 12 , 1929 న కడప రంగమ్మ చెన్నప్ప దంపతులకు జన్మించారు. ప్రాథమిక విద్య ప్రొద్దుటూరులో, సెకండరీ విద్య అనీబిసెంట్ మునిసిపల్ హైస్కూలులో, ఇంటర్మీడియట్ మదనపల్లి అనీబిసెంట్ కళాశాలలో జరిగింది. తరువాత డిగ్రీ, ఎం.ఎ. ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి పూర్తి చేశారు. కె.సుబ్బ రామప్ప పర్యవేక్షణలో "అవధాన విద్య" అనే విషయంపై పరిశోధనచేసి మైసూరు విశ్వ విద్యాలయం నుండి 1981లో పి.హెచ్.డి పట్టాను పొందారు. అదే సంవత్సరం అనంతపురం శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం వారు గౌరవ డాక్టరేటుతో ఆయనను

సత్కరించారు. ఆంధ్ర దేశాన్ని అవధానాలతో ఉర్రూతలూపి, పద్యాన్ని పశువుల కాపరి దాకా తీసుకుపోయిన తిరుపతి వేంకట కవులు గ్రంథాలు రచించి తమ పద్యా విద్యా ప్రతిభను ప్రదర్శించినట్లే, సి.వి. సుబ్బన్న శతావధాని కూడా శతానేక అవధానాలు చేసి పదికి పైగా పద్య గ్రంథాలు రచించారు. సుబ్బన్న అనేక ప్రాంతాల్లో చేసిన అవధానాల్ని క్రోడీకరించి మూడు సంపుటాలుగా ముద్రించారు. ఆమూడింటిని కలిపి శతావధాన ప్రబంధం త్రిపుటిః పేరుతో బృహద్గ్రంధాన్ని ప్రచురించారు. శ్రీ భద్రాచల రామదాస ప్రబంధం, దివ్య లోచన ప్రబంధం (ధనుర్దాసు) భోజ కువింద చరిత్రము, గోపవధూ కైవల్యము, త్రివేణి, దుర్భిక్షము, పల్లె పదాలు, కళావాహిని, తీయని త్రోవ, నైవేద్యము, అష్టావక్రుడు, పురందర దాసు, కుంతి, చెంచులక్ష్మి (నాటకం), శ్రీ వీరాంజనేయ శతకం, శ్రీకృష్ణ శతకం, శ్రీ రామలింగేశ్వర శతకం, శ్రీ వేంకటేశ్వర శతకం అనే గ్రంథాల్ని రచించి ప్రచురించారు. అవధాన విద్యను గూర్చి ఆయన రచించిన సిద్ధాంత గ్రంథాన్ని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం వారు ముద్రించారు. 'శ్రీ వ్యాసవిలాస ప్రబంధము'ను సి.వి.సుబ్బన్న 2004లో మొదటి ముద్రణగా వెలువరించారు. తర్వాతి సంవత్సరమే ఇది రెండవ ముద్రణకు నోచుకొని, అశేష ప్రజాదరణ పొందింది. అష్టాదశ పురాణాల రచనయే గాకుండా పంచమ వేదమైన భారత రచనకు నడుం బిగించి, మహావిష్ణువు అవతారమైన వ్యాసుని జీవిత పూర్వాపరాలను ప్రబంధంగా రచించడం ద్వారా ప్రతిభ తేట తెల్ల మయింది. శ్రీ వ్యాస విలాస ప్రబంధము'లో ఏడు ఆశ్వాసాలలో... ప్రతి ఆశ్వాసం లోనూ కథను సక్రమంగా నడిపించటానికి, ఆయా సన్ని వేశాలకు ప్రత్యేక శీర్షికలుంచటం, అరుంధతీ పాణి గ్రహణంతో ప్రథమాశ్వాసం ప్రారంభమై, తర్వాత పరాశర జననం, వసురాజు, శుక్తిమతి మత్స్యగంధి వృత్తాంతాలు, సద్యోగర్భంలో వ్యాసుడు మత్స్యగంధికి పరాశరునికి జన్మించటం, శంతనుడు గాంగేయుని భీష్మ ప్రతిజ్ఞ తదితర అంశాలను మూలాన్ని విభేదించకుండా రాయడం అద్భుత రచనా సృష్టికి, సామర్థ్యానికి తార్కాణం. 2007లో ప్రథమ ముద్రణగా వెలువరించిన ప్రబంధం 'భద్రాచల శ్రీరామదాస ప్రబంధము', భద్రాచల రామదాసుగా ప్రసిద్ధి పొందిన కంచెర్ల గోపన్న జీవిత చరిత్రను, ఆనాటి చారిత్రక విశేషాలను పద్య ప్రబంధంగా సుబ్బన్న రచించారు. సంస్కృత సమాస భూయిష్టంగా పద్యాన్ని ఎలా కూర్చారో, తేట తెలుగు పదాలతో పద్యాన్ని అలాగే భావం, విషయం, పటుత్వం తగ్గకుండా జేయగలిగిన గొప్ప ప్రతిభాశాలి సుబ్బన్న. మొదటి అవధానం ప్రొద్దుటూరులో 1950వ సంవత్సరంలో శివరాత్రి పర్వదినం నాడు చేశారు. చివరి అవధానం 1997లో ఫిబ్రవరి 25వ తేదీన పేరాలలో చేశారు. ఈ మధ్య కాలంలో అంటే 47 సంవత్సరాల పాటు వెయ్యికి పైగా అష్ట, శతావ ధానాలు చేశారు. భారత దేశ మంతా తిరిగి అవధాన ప్రతిభా సామర్థ్యాన్ని నిరూపించు కొన్నారు. షష్టిపూర్తి తర్వాత కూడా ధారణ తగ్గకుండా అవధానాలు చేసి అందరి మెప్పులు పొందిన సరస్వతీ పుత్రులు సుబ్బన్న శతావధాని. సాహిత్య రంగంలో లబ్ధప్రతిష్ఠులైన దేవులపల్లి కృష్ణ శాస్త్రి, చెలమచెర్ల రంగాచార్యులు, కప్పగంతుల లక్ష్మణ శాస్త్రి, డా.దివాకర్ల వేంకటా వధాని, వెంపరాల సూర్య నారాయణ శాస్త్రి , గంటిజోగి సోమయాజి, దీపాల పిచ్చయ్య శాస్త్రి, మధునా పంతుల సత్య నారాయణ శాస్త్రి , డా.పుట్టపర్తి నారాయణాచార్యులు, దాశరథి, డా.సి.నారాయణరెడ్డి, ఆరుద్ర వంటి వారెందరో సుబ్బయ్య అవధానాలలో పృచ్ఛకులుగా వ్యవహరించిన గొప్పతనాన్ని మూట కట్టుకున్నారు. ప్రబంధ రచనలో, కవిత్వ పటుత్వ సంపదలో సాటిలేని మేటిగా పేరెన్నిక గన్నారు. పద్యానికి కాలం చెల్లిందను కొంటున్న కాలంలో, పెద్ద కావ్యాలకు ఆదరణ కరువు అవుతున్నది అనుకునే సమయంలో ఛందోబద్ధంగా అద్భుత ప్రబంధాల్ని రచించి సహృదయ పాఠకుల, శ్రోతల మన్ననలను పొందిన సి.వి.సుబ్బన్న శతావధాని ప్రజ్ఞ అనన్య సామాన్యం. అవధాన ప్రక్రియను తిరుపతి వేంకట కవులు కొప్పరపు సోదరుల తర్వాత విశేషంగా వ్యాప్తి చేసిన సాహితీవేత్తగా సుబ్బన్నకు పేరుంది. 1964లో గుర్రం జాషువా అధ్యక్షతన ఆయనకు భట్టిప్రోలులో కనకాభిషేకము, గజారోహణ మహోత్సవం జరిగింది. ఆయనకు పది పర్యాయాలు కనకాభిషేకం జరిగింది. 1965లో దీపాల పిచ్చయ్య శాస్త్రి అధ్యక్షతన బెజవాడ గోపాల రెడ్డిచే అవధాని ఎడమ కాలికి గండ పెండేరము తొడగ బడింది. 1981లో శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం, అనంతపురం వారిచే గౌరవ డాక్టరేటు పొందారు. అనేక సన్మానాలు, సత్కారాలు పొందారు. విశాఖలోని లోక్ నాయక్ ఫౌండేషన్ అందించే విశిష్ట పురస్కారం, మద్దిలపాలెంలోని కళాభారతి ఆడిటోరియంలో మాజీ ముఖ్యమంత్రి రోశయ్య చేతుల మీదుగా పురస్కార గ్రహీతగా నిలిచారు. సరస్వతీ పుత్ర, అవధాని పితామహ బిరుదులు పొందారు. సుబ్బయ్య మార్చి 5, 2017న హైదరాబాదులో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాసను విడిచారు.

అగ్నిధార

# రక్షణ కల్పించాలి





## రెవెన్యూ సిబ్బందికి ఆత్మస్థైర్యం కల్పించేలా చర్యలు చేపట్టాలి.


## వికారాబాద్ ఘటనలో నిందితులకు కఠిన శిక్ష విధించాలి.

## వికారాబాద్ ఘటనపై రెవెన్యూ సిబ్బంది నిరసన.

## ట్రెస్సా జిల్లా అధ్యక్షులు డి శ్రీనివాస్.

**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి: నవంబర్ -12:-** రెవెన్యూ సిబ్బందికి ఆత్మస్థైర్యాన్ని కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ట్రెస్సా జిల్లా అధ్యక్షులు డి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా రెవెన్యూ సిబ్బంది వికారాబాద్ జిల్లాలో రెవెన్యూ సిబ్బంది, కలెక్టర్ పై జరిగిన దాడికి నిరసనగా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి వేణు రెవెన్యూ సిబ్బంది నిరసన కార్యక్రమంలో పాల్గొని వారికి సంఘీభావం ప్రకటించారు. ట్రెస్సా జిల్లా అధ్యక్షులు డి శ్రీనివాస్ మాట్లాడుతూ వికారాబాద్ ఘటన చాలా దురదృష్టకరమని, అధికారులపై దాడులు చేయడం, ప్రజలకు రెవెన్యూ సిబ్బంది అనేక రకాలుగా అందించే సేవలను విస్మరిస్తూ, పూర్తి అవగాహన రాహిత్యంతో భౌతిక దాడులు దిగడం దుర్మార్గమని అన్నారు.దాడి చేసిన వారిపై కఠినంగా శిక్షించాలని, రెవెన్యూ సిబ్బందికి ఆత్మస్థైర్యం కల్పించాలని, అవసరమైన భద్రత కల్పించాలని అన్నారు.ట్రెస్సా అసోసియేట్ అధ్యక్షులు రాజ్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసే ఫార్మాసిటీ కోసం భూసేకరణ ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన వికారాబాద్ జిల్లా కలెక్టర్, కోడా ప్రత్యేక అధికారి, రెవెన్యూ సిబ్బంది పై గ్రామస్తులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రజలతో నేరుగా సంబంధాలు ఉంటూ పని చేసే రెవెన్యూ సిబ్బందిపై దాడులు అవాంఛనీయమని అన్నారు. జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులపై దాడులు చేసిన వారిని గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని, వారిపై హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్ష పడేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో భూసేకరణ కోసం వెళ్లే రెవెన్యూ సిబ్బందికి భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.అనంతరం ట్రెస్సా జిల్లా కమిటీ తరఫున రెవెన్యూ సిబ్బంది డిమాండ్లను వివరిస్తూ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ట్రెస్సా అధ్యక్షులు వకీల్, పెద్దపల్లి జనరల్ సెక్రెటరీ మహేష్, పెద్ద ఎత్తున రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ అధికారులతో సమీక్ష





## సకాలంలో ప్రభుత్వ భూముల సర్వే పూర్తి చేయాలి

## ప్రభుత్వ విప్ శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్

## రైతులకు ఇబ్బందులు కల్గకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ

**అగ్నిధారన్యూస్ ధర్మారం, నవంబర్ -12:-**ధర్మారం మండలంలో చేపట్టిన ప్రభుత్వ భూముల సర్వే ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలని ప్రభుత్వ విప్ అడ్లూరి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.మంగళవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి ధర్మారం మండలంలోని ప్రభుత్వ భూముల సర్వే, ధాన్యం కొనుగోలు అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ధర్మారం మండలంలోని భూమి లేని నిరుపేదలకు అసైన్మెంట్ భూమి పంపిణీ చేసే దిశగా చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వ భూముల సర్వే ప్రక్రియను చేపట్టామని అన్నారు. ధర్మారం మండలంలో ఉన్న ప్రభుత్వ భూముల సర్వే ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు ప్రభుత్వ విప్ తెలిపారు.ధర్మారం మండలం పరిధిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులకు మద్దతు ధర చెల్లించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని ప్రభుత్వ విప్ అధికారులకు సూచించారు. రైతులకు ఎక్కడ ఇబ్బందులు కల్గకుండా చర్యలు తీసుకోవాలని, రైస్ మిల్లుల వద్ద ధాన్యం కోత ఎక్కడ జరగడానికి వీలు లేదని అన్నారు.కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యత ప్రమాణాలు పరిశీలించి నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యానికి చెల్లింపులు ఎప్పటికప్పుడు జరగాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు, గని సంచులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, హమాలీల కొరత ఎక్కడ రాకుండా చుట్టుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వేణు, డి. సి. ఓ.శ్రీమాల, ఏ . డి.సర్వే శ్రీనివాస్,ఆర్డీవో గంగయ్య, తహసీల్దార్ ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆహార హక్కుకు భంగం కలిగిస్తే చర్యలు తప్పవు

## ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** వెల్దండ మండలాల్లో కమిషన్ సభ్యులతో కలిసి అంగన్‌వాడీలు,వసతి గృహాలు,నిత్యావసర సరుకుల పంపిణీ వ్యవస్థకు సంబంధించి తనిఖీలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, జిల్లాలో నేడు నిర్వహించిన తనిఖీలు సంతృప్తిని ఇచ్చాయన్నారు. కలెక్టర్,జాయింట్‌కలెక్టర్లు, పౌరసంఫరాలు, స్త్రీ శిశు సంక్షేమ,విద్యాశాఖ, వెల్ఫేర్ హాస్టల్స్, మధ్యాహ్న భోజనం పథకం పై తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశాలను నిర్వహించడం జరిగిందన్నారు.ఫోర్టి ఫైడ్ బియ్యంపై జిల్లాలోని వసతి గృహాలలోను,అంగన్‌వాడీ కేంద్రాలలోను అవగాహన ఉండడం సంతోషాన్ని ఇచ్చింద న్నారు.జిల్లాలో మంచి అధికారిగా గుర్తింపు తెచ్చుకుం టున్న కలెక్టర్ బాదావత్ సంతోష్ జిల్లాలో పనిచేయడం జిల్లా విద్యా వ్యవస్థకు మంచి శుభపరిణామం అన్నారు.పేద బడుగు బలహీన వర్గాల వారికి ఆకలి తీర్చే కార్యక్రమాలను నిర్వహిస్తున్నా మన్నారు.ము ఖ్యంగా కొన్ని చోట్ల సంక్షేమ వసతి గృహాలలో కొన్ని సమస్యలు గుర్తించడం జరిగిందని,వాటిని పరిష్కరించేం దుకు చర్యలు తీసుకుంటానన్నారు.రాబోయే రోజులలో మన రాష్ట్రాన్ని ఆరోగ్యకర సంతోషకరమైన రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే కమీషన్ లక్ష్యమని చైర్మన్ అన్నారు. జాతీయ ఆహార భద్రత చట్టం అమలును సంబంధిత శాఖల సమన్వయంతో పటిష్టంగా అమలు జరిపి జిల్లాను రాష్ట్రంలోనే జిల్లాను మొదటి స్థానంలో నిలిపేలా సహకరించాలని కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అధికారులను కోరారు.జిల్లాలో నేడు పర్యటించిన తరుణంలో వివిధ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంలో రుచికరమైన భోజనాన్ని విద్యార్థులు భోజనం చేయడం గమనించామ న్నారు.ఒకటి రెండు చోట్ల విద్యార్థులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు ఆహార విషయంలో మెనూ ప్రకారం లేకపోవడంపై సంబంధిత సంక్షేమ వసతి గృహ సంరక్షకులు,పాఠశాలల ప్రధానోపాధ్యా యులు,లోపాలను సరిచేసుకుని నాణ్యమైన ఆహారం అందిం చాలని ఆదేశించారు. కల్వకుర్తి,వెల్దండ మధ్యాహ్నం భోజన పథకంలో వంట ఆహార పదార్థలు శ్రేష్టంగా ఉన్నాయన్నా రు.అధికారులు శ్రద్ధాశక్తులతో పనిచేసి పిల్లల ఆహార భద్రత విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సంక్షేమ వసతి గృహాలు పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్యవంతమైన ఆహారాన్ని అందిం చాలన్నారు.ప్రతి రేషన్ దుకాణానికి బోర్డు,ఫిర్యాదుల పెట్టే, డీలరు అధి కారుల పేరు ఫోన్ నెంబరు తదితర వివరాలు కచ్చితంగా ఉండాలన్నారు.అంగన్వాడి కేంద్రాలకు పాలు,గుడ్లక సరఫరాకు సంబంధించి ఇండెంట్ సరిపడా ఇవ్వాలని అన్నారు.పోషకాహార పంపిణీలో అంతరాయం రాకుండా చర్యలు తీసుకోవాలని శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశిం చారు.నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలి,ఈ సమీక్షాలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ, జాతీయ ఆహార భద్రత చట్టం 2013ను సమర్థవంతంగా అమలు చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం పూర్తి చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. మెనూ ప్రకారం హాస్టళ్లలో పౌష్టిక ఆహారం అందేలా పర్యవేక్షిస్తామన్నారు. విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆహార భద్రతలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలను సక్రమంగా ఏర్పాటు చేయాలని ముఖ్యంగా మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యమైన ఆహారం అందించాలని, అధికారులంతా శ్రద్ధ వహించాలన్నారు. వెల్దండ మండలంలోని బీసీ వెల్ఫేర్ హాస్టల్ నందు వసతులు, మూత్రశాలలు లేదని ఫుడ్ కమీషన్ చైర్మన్ దృష్టికి రావడం పట్ల అక్కడి పరిస్థితులను వెంటనే పరిశీలించి నివేధికను సమర్పించాలని జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి వెల్దండ తాహసిల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోనీ పలుచోట్ల అంగన్వాడీ కేంద్రాలు, రేషన్ షాపులు, పాఠశాలలు,గురుకులాలు సందర్శించామని తెలిపారు. కార్యక్రమంలో, చల్ల మదు సధన్ రెడ్డి, అధికారులు , పాల్గొన్నారు.




# కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

## ధాన్యాన్ని మద్దతు ధరపై కొనుగోలు చేయాలి.....

## అదనపు కలెక్టర్ డి.వేణు

**అగ్నిధారన్యూస్ ఓదెల, నవంబర్ -12:**మండలంలో కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని త్వరితగతిన మద్దతు ధరపై కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ డి.వేణు ఓదెల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ మద్దతు ధర పై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలులేదని అదనపు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాల దృష్ట్యా పంట నష్టపోకుండా అవసరమైన టార్ఫాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ప్రతి రోజు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల వివరాలు, తీసుకువచ్చిన వడ్ల వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, వడ్ల తేమశాతం ఎప్పటికప్పుడు రికార్డ్ చేయాలని ప్రమాణాల ప్రకారం 17 తేనె శాతం రాగానే కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు.కొనుగోలు చేసిన వడ్ల వివరాలను వెంటనే ఓపిఎంఎస్ లో నమోదు చేస్తూ రైతులకు త్వరగా ధాన్యం డబ్బుల చెల్లింపులు జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

# ప్రియుడితో కలిసి భర్తను చంపిన భార్య



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** వెల్దండ మండలం ఎంజీ కాలనీ తండాకు చెందిన రాత్లావత్ రాజు(30) ఈనెల 8న తన వ్యవసాయ పొలంలో హత్యకు గురయ్యారు. ఘటనపై మంగళవారం నాగర్ కర్నూలు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ రఘునాథ్ మీడియాకు వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,ఎంజి కాలనీ తండాకు చెందిన రాత్లావత్ రాజు అతని భార్య హిమబిందుకు 9 సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి ఒక కుమారుడు కూతురు ఉంది. గత సంవత్సర క్రితం మృతుడి భార్య హిమబిందుకు మహేశ్వరం నియోజకవర్గం కళ్లెం చెరువు తండాకు చెందిన చంటితో అక్రమ సంబంధం పెట్టుకుంది. అతనితో తరచూ ఫోన్లో మాట్లాడుతూ ఉండేది. ఈ క్రమంలో ఈనెల ఏడవ తారీఖు రోజు మృతుడు రాజుకు తెలియడంతో ఇద్దరినీ మందలించాడు. మృతుడి భార్య హిమబిందు ప్రియుడు చంటి తో కలిసి ఎలాగైనా రాజును చంపి అడ్డు తొలగించుకోవాలని పథకం వేశారు. చంటి అతని స్నేహితుడైన కుర్ర రాకేష్ కు అతనికి సహకరించాలని కోరాడు.

# అమ్మాయిలకు నాణ్యత మైన ఆహారం అందించాలి



## ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణంలో గిరిజన బాలికల గురుకుల పాఠశాలలను ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గురుకుల పాఠశాలలో ఉన్న అమ్మాయిలకు నాణ్యత మైన మరియు విటమిన్స్ కలిగిన ఆహారం అందించాలని ఎదిగే అమ్మాయిలకు రక్తహీనత సమస్య రాకుండా చూసుకోవాలని,బాలికలలో చాలా రక్త హీనత సమస్యలను గుర్తించారు. బాలికలకు రక్త పరీక్షలు క్రమం తప్పకుండా చేయించి వారికి మంచి పోషకాలతో కూడిన పౌష్టికా ఆహారం అందించాలని సూచించడం జరిగింది. అనంతరం ఉపాధ్యాయుల మరియు ప్రతి రోజూ విద్యార్థులకు అందించే మెనూ పరిశీలించడం జరిగింది. పరిశీలించారు విద్యార్థుల ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వార్డెన్, తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాం ప్రారంభం

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండలం ఎల్లికట్ట గ్రా మంలో కాంగ్రెస్ ప్రభుత్వం వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ, ఎలాంటి అవక తవకలు జరిగిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని,వడ్ల కొనుగోలు కేంద్రంలో రైతులు ధాన్యం అమ్ముకోవాలని, ప్రభుత్వం వరికి పూర్తి మద్దతు ధరను కల్పిస్తుంది అన్నారు. దళారులకు విక్రహించి మోసపోవద్దు అన్నారు. ఈ అవకాశాన్ని, రైతులందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, వెల్దండ సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్,సంజీవ్ యాదవ్,మాజీ సర్పంచ్ రాకేష్,రాములు,లింగమయ,రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శిథిలావస్థకు చేరిన తరగతి గదులకు రిపేరు



## మాజీ వార్డు సభ్యుడు ఆంజ నేయులు

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండలం సుద్దకల్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల శితిలావస్థ కు చేరి వర్షాలు పడ్డప్పుడు పాఠశాల గదులు కురుస్తుండడం తో మరమ్మతులు చేయడానికి తన వంతు సహాయం అందిస్తానని తెలిపిన మాజీ వార్డు సభ్యుడు ఆంజనేయులు,హెడ్ మాస్టర్ బాణవత్ కాల్య,కి 10 వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు ప్రతి ఒక్కరు ఎంతో కొంత సహాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో , ఉపాధ్యాయురాలు సునీత, మరియు మొగులాల్,రామస్వామి,ఆంజనేయులు,సాయిలు, అటెండర్ బాలింగమ్మ పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబ ఇంటి నిర్మాణం కోసం చేయుత



## చారి టబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలం లింగరావుపల్లి గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పూర్తి ఇండ్ల నిర్మాణం కోసం అసంపూర్తి ఇండ్ల నిర్మాణం లో భాగంగా నిరుపేద కుటుంబానికి చెందిన మీరిగిరి నారాయణ ఇంటి నిర్మాణం కోసం స్థానిక నాయకులను సంప్రదించగా వారు ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకోవడం జరిగింది ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ మాజీచైర్మన్ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ జడ్పిటిసి వెంకటేష్ వెంటనే స్పందించి తన ట్రస్ట్ ద్వారా సిమెంట్ , సీకులు ఇప్పించడం జరిగింది. మీరిగిరి నారాయణ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో,సీనియర్ నాయకులు ఓరుగంటి వెంకట్ రెడ్డి ,మాజీ మండల కో ఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, ఎల మందరెడ్డి, చిట్టిల యాదయ్య, జంగయ్య, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి సంస్థాగత ఎన్నికల సమావేశం

**- పాల్గొన్న పెద్దపల్లి జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్**


**- బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డి**

**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని లోని బిజెపి కార్యాలయంలో జరిగిన భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా స్థాయి సంస్థాగత ఎన్నికల కార్యశాల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో సంస్థగత ఎన్నికల పెద్దపల్లి జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ అయ్యన్నగారి భూమయ్య మాట్లాడుతూ.. ప్రతి పోలింగ్ బూత్ లో ఎన్నికల ద్వారా పోలింగ్ బూత్ కమిటీలను బూత్ అధ్యక్షులు ద్వారా మండల అధ్యక్షులను వారి ద్వారా జిల్లా అధ్యక్షులను ఎన్నుకునే ప్రక్రియ బిజెపి పార్టీలో కొనసాగుతూ వస్తుందని అదే విధంగా ఇప్పుడు కూడా ఎన్నికలు నిర్వహించ నున్నని పార్టీ పటిష్టత కోసం బూత్ స్థాయి లో నిర్మాణం అయినప్పుడే స్థానిక సంస్థల ఎన్నికలు మొదలుకొని పార్లమెంట్ వరకు పార్టీ పరిపుష్టత సాధిస్తుందని అందుకే ప్రతి కార్యకర్త సంస్థగత ప్రక్రియలో భాగస్వామ్యులు కావాలని తెలియ జేశారు.పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఆచరణకు నోచుకోని హామీలను ఇచ్చి అధికారంలకు వచ్చిందని వాటిని ఎండగడుతూ డిసెంబర్ మొదటి వారంలో ప్రజా సమస్యలపై అసెంబ్లీ వారీగా యాత్రలు నిర్వహించనున్నమని గత పాలకుల పరిపాలనకు కాంగ్రెస్ పరిపాలనకు తేడా ఏమీలేదని పెనం మీద నుండి పొయ్యిలో ప డ్డట్టుగా ఈ రాష్ట్ర ప్రజల పరిస్థితి తయారైందని ప్రజా అభీష్టం మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై తిరుగుబాటు యాత్రలు చేపట్టనున్నమని తెలియజే శారు.పెద్దపల్లి జిల్లా సభ్యత్వ నమోదు ప్రభారీ ఆర్మూళ్ళ పోచం, జిల్లా ఎన్నికల సహాయాదికారి క్యాతం వెంకటరమణ,పోల్సని స ంపత్ రావు,రామగుండం అసెంబ్లీ ఇన్చార్జి కందుల సంధ్యా రాణి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి,మెర్గు హనుమంత్ గౌడ్, మచ్చగిరి రాము,స్టేట్ కౌన్సిల్ సభ్యులు కొండపాక సత్యప్రకాష్, ఆదిరెడ్డి,మోహనరావు,నాంపల్లి రమేష్ మండల అధ్యక్షులు ,ఇన్చార్జి లు,నాయకులు పాల్గొన్నారు.





# రిసెప్షన్ వేడుకలలో పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా ::** వనపర్తి జిల్లా మదిగట్ల గ్రామం బుచ్చిలింగం కుమారుడు ఉమా శంకర్ వివా హం, ఉమా భవాని లక్ష్మి తో జరిగింది.వారి పెండ్లి రిసెప్షన్ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అయన వెంట మాజీ జడ్ .పి .టీ .సి రఘుపతి రెడ్డి,వేణు,శ్రీనివాస్ రెడ్డి, కుమార్ ,అంజి బి ఆర్ ఎస్ పార్టీ ప్రతినిధులు ప్రతినిధులు పాల్గొన్నారు.

# పెబ్బేర్ మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన గణేష్ బాబు



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :**మున్సిపల్ కమిషనర్ గా గణేష్ బాబు మంగళవారం బాధ్యతలను మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో స్వీకరించారు. మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ గా విధులు నిర్వహించిన గణేష్ బాబు మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టడం విశేషం. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ గణేష్ బాబు మాట్లాడుతూ.. పెబ్బేరు మున్సిపల్ పరిధిలో ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తిన సమాచారం అందించాలన్నారు.ప్రజలకు మున్సిపల్ సిబ్బంది అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఆదేశించారు. మున్సిపల్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని వారి సమస్యలు వెంటనే పరిష్కరిస్తానని తెలిపారు. పెబ్బేరు పట్టణంలో కులగణన సర్వే విజయవంతంగా నడుస్తుందని తెలిపారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ చాంబర్ లో బాధ్యతలు స్వీకరించిన గణేష్ బాబును ఉద్యోగులు, సిబ్బంది స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలు అందజేశారు

# ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి



## లేదంటే ఆందోళన: సిపిఐ

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** వనపర్తి జిల్లాలో ధాన్యం కొనుగోలు నత్త నడకన సాగుతున్నాయని వేగం పెంచాలని సిపిఐ పట్టణ కార్యదర్శి జె.రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ ఆఫీసులో విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో సన్న దొడ్డు రకం కొనుగోలుకు 319 కేంద్రాలను తెరవాలని జిల్లా అధికారులు నిర్ణయించారన్నారు. నవంబర్ 11వ తేదీ వరకు 235 కొనుగోలు కేంద్రాలను తెరిచారని ఇంకా 84 కేంద్రాలు తెరవాల్సి ఉందన్నారు. 235 కేంద్రాలను తెరిచినప్పటికీ కేవలం ఎనిమిది కేంద్రాల్లో మాత్రమే ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించటం, నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ఖాళీ సంచులు, టార్పలిండ్లు, పాడీ క్లీనర్లు, సన్నవడ్లు గుర్తించే మిషన్లు, కేంద్రాలకు రాలేదని రైతులు చెబుతున్నారన్నారు. గ్రామాల్లో ఆరబెట్టినందుకు రైతులకు కల్లాలు లేక రోడ్లపై ఆరబోస్తే కేసులు పెడుతున్నారని, కేంద్రాల్లో ఆరబెడదామంటే స్థలాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తేమశాతం పేరుతో కేంద్రాల్లో ధాన్యం కొనకపోవటంతో రైతులు సన్నధాన్యానికి ప్రభుత్వం క్వింటాల్కు రూ. 2320, ధర 500 బోనస్ ఇస్తామని చెప్పినప్పటికీ రూ.2100,2200 లకే మిల్లర్లకు అమ్ముకొని నష్టపోతున్నారన్నారు. ధాన్యం పూర్తిస్థాయిలో కొనుగోలు చేయని పక్షంలో కొనుగోలు కేంద్రాల వద్ద రైతులను సమీకరించి ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు. జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, గోపాలకృష్ణ, జయమ్మ, చిన్న కుర్మయ్య పాల్గొన్నారు.

# రక్తహీనత కలిగిన స్త్రీకి రక్తదానం చేసిన యువశక్తి ఫౌండేషన్



## రక్తదానం -మహాధానం. రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గోబ్బుర్ నవీన్

**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా :** వనపర్తి జిల్లా కేంద్రనికి చెందిన అనసూయ అనే రక్తహీనత కల్గిన వ్యక్తి గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ లో అడ్మిట్ అవ్వడం జరిగింది. డాక్టర్స్ వెంటనే %ూ% పాజిటివ్ బ్లడ్ ఎక్కించాలని నిర్ధారించడం జరిగింది. కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ ని ఆశ్రయించడంతో స్పందించిన రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గొబ్బూరు నవీన్ గారు వెంటనే స్పందించి రక్తదానం చేయించడం జరిగింది.గొబ్బూరు నవీన్ మాట్లాడుతూ ప్రతిరోజు ఎంతో మంది గర్భిణీ స్త్రీలు, డయాలసిస్,క్యాన్సర్,డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్నటువంటి వ్యక్తులకు రక్తం అవసరం ఉంటుంది కాబట్టి ఆరోగ్యవంతమైన యువతి యువకులు రక్తదానం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గొబ్బూరు నవీన్, ఫౌండేషన్ సభ్యులు కావలి నరేష్ నాయుడు, దేవన్న,ల్యాబ్ టెక్నీషియన్ లక్ష్మిపతి,తిరుపతయ్య,పాల్గొన్నారు.

# వంద రోజులన్నారు...11 నెలలైంది

**- ఆరు గ్యారెంటీలు అమలు చేయని కాంగ్రెస్ సర్కార్**

**- అధికారం కోసం నయవంచన చేసి నట్టేట ముంచిండ్లు**

**- పథకాల అమలుపై శ్వేతపత్రం విడుదల చేయాలే**

**- ఈ నెల 14 నుంచి నిరసన కార్యక్రమాలు చేపడుతున్నం**

**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**అగ్నిధార న్యూస్ మంథని :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఇచ్చిన హామీలన్నీ నెరువేర్చుతామని చెప్పి పదకొండు నెలలైనా ఒక్కహామీ నెరవేర్చని ఘనత సీఎం రేవంత్ రెడ్డి సర్కార్కే దక్కుతుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంగళవారం మంథనిలోని రాజగృహాలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఆనాడు ఆరు గ్యారెంటీల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు ఆరు గ్యారెంటీల్లో ఒక్క ఉచిత ప్రయాణం తప్ప ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో సాధ్యం కాని 420 హామీలకు రూపకల్పన చేశారని, పథకాలు అమలుకు సాధ్యం అవుతాయా లేదా అని కనీసం ఆలోచన చేయకపోవడం విడ్డూరమన్నారు. అధికారం కోసం ప్రజలను నయవంచన చేసి నట్టేట ముంచారని ఆయన అన్నారు. 11నెలల కాలంలో ఆరు గ్యారెంటీల్లో ఏం అమలు చేశారని ఆడబిడ్డలు, వృద్దులు మహిళలే ప్రశ్నిస్తున్నారని, ప్రజలు ప్రశ్నిస్తే భయభ్రాంతులకు గురి చేస్తూ బుకాయస్తున్నారని ఆయన విమర్శించారు. తాము ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశామని పాలకులు గొప్పలు చెప్పుకోవడం కాదని, చిత్త శుద్ది ఉంటే నేరుగా ప్రజల్లోకి వచ్చి పథకాల లబ్ధిపొందిన వారిని చూపించాలని, పథకాల అమలుపై శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన సవాల్ చేశారు. రాష్ట్రంలో తుగ్లక్ పాలన సాగిస్తున్నారని, ఇన్నేండ్ల చరిత్రలో ఒక కలెక్టర్పై ప్రజలు తిరుగుబాటు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇదే మొదటిసారి అని, ఇది ప్రజాస్వామ్యానికే అవమానమని ఆయన అన్నారు. కలెక్టర్ తమ గ్రామానికి వస్తే ఎదో మంచి జరుగుతుందని బావించే వారమని, కానీ ఈనాడు అలాంటి కలెక్టర్పై ప్రజలు తిరుగుబాటు చేయడం ప్రభుత్వ పనితీరుకు అద్దం పడుతోంది, ప్రభుత్వం పాలకుల నిర్ణయాలు, చర్యల మూలంగా కలెక్టర్ స్థాయి అధికారులకే భద్రత లేకుండా పోతుందని ఆయన అన్నారు. 420 హామీల పేరుతో ప్రజలను నమ్మించి మోసం చేసిన ప్రభుత్వ పాలనపై ఈ నెల 14 నుంచి డిసెంబర్ 14వరకు కాంగ్రెస్ ప్రజా వంచన దినాలు పేరుతో నిరసన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. నెల రోజుల పాటు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టడం జరుగుతుందని, ఈ నిరసన కార్యక్రమాలకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.అనంతరం మంథని పట్టణంలోని రాజగృహా లో మంథని నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించి నాయకులకు దిశ నిర్దేశం చేశారు.



# గుంటూరు పల్లిలో వడ్లు కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే






**రైతు కళ్ళలో ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం..**
**వడ్లు కటింగ్ లేకుండా కొనుగోలు చేస్తాం..**
**సన్నడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్..**
**యాసంగికి అనురాధ కార్తెలో నార్లు పోయాలి..**
**రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** రైతుల కళ్ళలో ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ అన్నారు. పాలకుర్తి మండలం గుంటూరుపల్లి మంగళవారం రోజున ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మక్కన్ సింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.. ధాన్యంలో ఎలాంటి కటింగ్ లేకుండా కేంద్రాల ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు. సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 బోనస్ చెల్లిస్తామని రైతులు భరోసాగా ఉండాలని తెలిపారు. దళారుల చేతిలో మోసపోవద్దని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, వాటిని రైతుకు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొందరు ప్రతిపక్ష పార్టీల నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని, ప్రతి గింజ సన్న వడ్లకు బోనస్ రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని హామీ ఇచ్చారు. నిబంధనలు మేరకు ధాన్యంలో తేమ శాతం ఉండేలా రైతులు ధాన్యాన్ని ఆరబోయాలని సూచించారు. తడిసిన, మొలకెత్తిన ధాన్యం ఉంటే వేరువేరుగా ఉంచాలని మిల్లర్లతో మాట్లాడి సపరేటుగా మద్దతు ధరకు కొనుగోలు చేయించే భాధ్యత నాదేనని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రానున్న యాసంగి సాగుకు అనురాధ కార్తెలో నార్లు పోయాలని, తద్వారా అనుకూల వాతావరణంలో పంట చేతికి వస్తుందని అన్నారు. యాసంగిలో తెగుళ్లను తట్టుకునే వరి రకాలను సాగు చేసుకోవాలని రైతులకు వివరించారు. 1010, 64, 118 రకాల యాసంగికి అనుకూలమన్నారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, ప్రజా పాలనలో రైతులకు మేలు చేయడమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ సమాఖ్య సంఘం నిర్వహులు, మాజీ సర్పంచులు, ఎంపిటీసిలు, కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగస్తుల లైసన్ సెల్ ఆఫీస్ ప్రారంభం

**అగ్నిధారన్యూస్. (మందమర్రి) నవంబర్ 12.:** సింగరేణి ప్రధాన కార్యాలయము నందు సింగరేణి సంస్థ ఛైర్మన్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ ఆదేశాల మేరకు,తేదీ: 12.11.2024 మంగళవారం నాడు, సింగరేణి సంస్థ నందు పని చేసే ఎస్సి ఎస్టి ఉద్యోగుల సమస్యల పరిష్కారము కొరకులైసన్ సెల్ ఆఫీస్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణ రాష్ట్ర ఎస్సి ఎస్టి కమీషన్ ఛైర్మన్,బక్కి వెంకటయ్య, విశిష్ట అతిధి గా డైరక్టర్ జి.వేంకటేశ్వర రెడ్డి,హాజరై శిలాఫలకాన్ని ఆవిష్కరించి లైసన్ సెల్ ఆఫీస్ ను ప్రారంభించారు. ఈ సంధర్భముగా ముఖ్య అతిధి,తెలంగాణ రాష్ట్ర ఎస్సి ఎస్టి కమీషన్ ఛైర్మన్, బక్కి వెంకటయ్య మాట్లాడుతూ...సింగరేణి సంస్థ లో పని చేసే ఎస్సి,ఎస్టి ఉదోగస్తుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు వీలుగా. మంగళవారం రోజున, సింగరేణి ప్రధాన కార్యాలయము నందు ఎస్సి%ౘ% ఎస్టి లైసన్ సెల్ ను ప్రారంభించుకోవటం చాలా సంతోషాదయకమని, గత నెలలో సింగరేణి భవన్ నందు నిర్వహించిన ఎస్సి , ఎస్టి యూనియన్ నాయకుల సమావేశం లో సింగరేణి సంస్థ సి%ౘ%ఎండి, ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ తో ,ఎస్సి, ఎస్టి లైసన్ సెల్ గురించి మాట్లాడిన వెంటనే కార్యాలయ ప్రారంభానికి ఆఫీస్ ను కేటాయించి అన్ని ఏర్పాట్లు చేపించారని,డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చెప్పినట్లు బోధించు, సమీకరించు,పోరాడు అనే సిద్ధాంతలను పాటిస్తూ.. మన ఎస్సి%ౘ% ఎస్టి ఉద్యోగులు అందరూ ఐకమత్యముగా ఉండి, సమస్యలపై ప్రశ్నించి సాధించుకోవాలని తెలిపారు.



విశిష్ట అతిధి డైరక్టర్ జి.వేంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ మన సింగరేణి సంస్థ ఎస్సి మరియు ఎస్టి ఉదోగస్తుల చిరకాల కోరిక అయిన లైసన్ సెల్ ప్రారంభించుకోవటం చాలా సంతోషం అని ఈ యొక్క ఎస్సి%ౘ% ఎస్టి లైసన్ సెల్ యొక్క ముఖ్య ఉద్దేశం సింగరేణి సంస్థ లో ఎస్సి ఎస్టి ఉద్యోగులకు, ఏదయినా సమస్యలు ఉంటే సంబంధిత లైసన్ సెల్ ఇంచార్జ్ కి, వ్రాతపూర్వకముగా ఇస్తే సమస్యను త్వరితగతిన పరిష్కరించుకో వచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర ఎస్సి %ౘ% ఎస్టి కమీషన్ ఛైర్మన్,బక్కి వెంకటయ్యతో పాటు, డైరక్టర్ జి.వేంకటేశ్వర రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఎస్సి %ౘ% ఎస్టి కమిషన్ సభ్యులు కే.నీలా దేవి,రాంబాబు నాయక్,కొంకటి లక్ష్మీనారాయణ,జిల్లా శంకర్,ే ఒణికుంట్ల ప్రవీణ్, జిఎం(పర్సనల్) ఐఆర్, పిఎం కవితా నాయుడు, జిఎం మణుగూరు, ఎస్సి చీఫ్ లైసన్ ఆఫీసర్ దుర్గం రామ్ చందర్, ఓఎస్డి జిఎం ఓ/ఓ ఇల్లందు ,ఎస్టి చీఫ్ లైసన్ ఆఫీసర్ వీసం కృష్ణయ్య, సింగరేణి ఎస్సి %ౘ% ఎస్టి ఉద్యోగస్తుల వెల్ఫేర్ సంఘం ప్రెసిడెంట్ డాక్టర్ ఈ రాజేశ్వర్, జనరల్ సెక్రటరీ అంతోటి నాగేశ్వర రావ ు,సింగరేణి ఎస్టి ఉద్యోగస్తుల వెల్ఫేర్ సంఘం ప్రెసిడెంట్ ఏ.భాస్కర్ రావు,జనరల్ సెక్రటరీ బి.నాగేశ్వర రావు, సిఎం ఓఎఐ ప్రెసిడెంట్, టి.లక్ష్మీ పతి గౌడ్,డిజిఎం (పర్సనల్) ఐఆర్ వింగ్ %ౘ% లైసన్ సెల్ ఇంచార్జ్ కే.అజయ్ కుమార్,గుర్తింపు సంఘం ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ రమణ మూరి ్త,ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియూసి జనరల్ సెక్రటరీ సి.త్యా గరాజన్ మరియు ఎస్సి , ఎస్టి యూనియన్ నాయకులు , అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# పేకాటరాయుళ్లను పట్టుకొన్న టాస్క్ ఫోర్స్ పోలీసులు



**అగ్నిధారన్యూస్ (రామగుండం కమిషనరేట్ గోదావరిఖని) :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జిల్లా గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ సింగి రెడ్డి పల్లి గ్రామం శివారు ప్రాంతం సమీపంలో రహస్యంగా డబ్బులు పందెం పెట్టి పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు మంచిర్యాల టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు, ఎస్ఐ రాజేష్ సిబ్బంది, గోదావరిఖని 2 టౌన్ పోలీస్ తో కలిసి పేకాట స్థావరం పైన రైడ్ చేసి 09 మంది వ్యక్తులను 71,690/- రూపాయల నగదు, 09 మొబైల్ ఫోన్లు, నాలుగు బైక్ లు, పేక ముక్కలు పట్టుకోవడం జరిగింది. మరో ఇద్దరు పారిపోయినారు.

పట్టుబడిన వారి వివరాలు గాండ్ల సంపత్, గుర్రాల తిరుపతి(47),మహమ్మద్. జహంగీర్(39),బీరుక సమ్మయ్య (46),బీరుకా రమేష్,( 38),మహమ్మద్ రఫీ(44),కాశిరెడ్డినరసింహులు ( 43),తోడేటి రమేష్,( 30),తోడేటి శ్రావణ్ (31) వీరిని పట్టుకోవడం జరిగింది పరారీలో ఉదర తిరుపతి( 34),కోనాటి సత్యనారాయణ (32) పరారీ లో ఉన్నారు.పట్టుబడిన వ్యక్తులను స్వాధీనం చేసుకున్న నగదు, నాలుగు బైక్ లు, సెల్ ఫోన్లు పెకముక్కలను తదుపరి విచారణ నిమిత్తం గోదావరిఖని 2 టౌన్ పోలీస్ వారికీ అప్పగించడం జరిగింది. తెలిపారు.

# మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం




**అగ్ని ధార న్యూస్, (మందమర్రి) నవంబర్ 12.:** మందమర్రి పట్టణంలో దీపక్ నగర్ నలంద హై స్కూల్ కాలనీ,పలు సమస్యలపై మంగళవారం రోజున,దీపక్ నగర్ వార్డు సభ్యులు మున్సిపల్ కమిషనర్ ను కలసి,వినతి పత్రం అందజేయడం జరిగింది.నలంద హై స్కూల్ కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా కాలువలు,మంచినీటి సరఫరా లేకపోవడంతో..అక్కడ నివసిస్తున్నటువంటి కాలనీవాసులు,గత కొన్ని సంవత్సరాలుగా ఇబ్బందుల పాలవుతున్నారు.ఇట్టి సమస్యలపై దీపక్ నగర్, 16వ వార్డు పెద్దలు,నామని ముత్తయ్య.కొక్కుల మధు,దేవరాజ్, సదానందం,వార్డు సమస్యలు తెలుసుకుని, కమిషనర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది.

# మాలల మహా పాదయాత్ర ను విజయవంతం చేయండి

**మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య...**

**అగ్నిదార న్యూస్ ఎండ పల్లి:** %జగిత్యాల జిల్లా వెలగటూర్ మండలంలో మాలల కోసం జరిగే మహా పాదయాత్రను మాలలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం మాలల మహా పాద యాత్ర పోస్టర్ ను మండల కేంద్రంలో ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ జాతీయ మాలమహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు అద్దంకి దయాకర్ పిలుపు మేరకు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఈనెల 25 భద్రాచలం నుండి పాదయాత్ర చేయడానికి ఏర్పాట్లు చేయడం జరిగిందని మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య తెలిపారు. 16 జిల్లాలో 35 నియోజకవర్గాల్లో డిసెంబర్ 1 వరకు పాదయాత్ర చేయడానికి ముందుకు వచ్చారని, డిసెంబర్ 1 నా హైదరాబాదులో మాలల మహాసంగ్రామ సభఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.దీనిలో భాగంగా ఈ నెల 15 వ తేదీన రాయపట్నం మీది నుండి జగిత్యాల వరకు సాగే మహా పాదయాత్ర కు ధర్మపురి నియోజక వర్గం నుండి మాల సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. మాల మాల ఉపకులాల వర్గీకరణను వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు....ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పోనగంటి రాజన్న,జిల్లా కార్యదర్శి చెనెల్లి సుమన్,ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు పులి లక్ష్మణ్,ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక కిరణ్,మండల ఉపాధ్యక్షుడు అలుగునూరి సతీష్, మండల నాయకులు,తరాల్ల తిరుపతి, కుశ వినోద్,కండ్లే పోచయ్య,కొప్పుల రత్నం,బెత్తెపు రాజారావు,మాల సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఆర్.బీ.ఎస్.కే ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలు..!



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** ఆర్. బీ. ఎస్. కే మొబైల్ టీమ్ "ఏ" మంథని వైద్య బృందం ఆధ్వర్యంలో మంగళవారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కంటి, హిమోగ్లోబిన్ వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతపురం అందత్వం నివారణ కోసం అవసరమైన విద్యార్థులకు మందులు అందజేశారు. ఈ సందర్బంగా విద్యార్థి దశలో అంధత్వం రాకుండా తీసుకోవాల్సిన ఆహారం, పాటించవలసిన నియమాలు విద్యార్థులకు వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్. బీ. ఎస్. కే వైద్యులు డాక్టర్ ఎం. విజయ్ కుమార్, డాక్టర్ బి. ఐశ్వర్య, ఫార్మసిస్ట్ శారాధ, ఏ. ఎన్. ఎం నిర్మల, నేత్ర వైద్య సహాయకుడు సమ్మయ్య, మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ కుమార్ లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# శివాలయంలో లక్ష దీపార్చన



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని :** గోదావరిఖని మార్కండేయ కాలనీలోని శ్రీ మార్కండేయ శివాలయములో కార్తీక మాసం సంధర్భముగా మంచికట్ల బిక్షపతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "లక్షదీపార్చన మహోత్సవం " కార్యక్రమములో భాగంగా తొలి రోజు మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఇరవై వేల దీపాలనువెలిగించినారు . శివాలయ ఆచార్యులు రాఘవచార్యులు "లక్షదీపార్చన" విశిష్టతను వివరించి, భోళాశంకరుడిని పంచామృతలతో అభిషేకింపచేసి , వివిధ పూలతో ఆలంకరించి, నక్షత్ర హారతి తో స్వామి వారిని ఆరాధించినారు,'జ్యోతిప్రజ్వలన' గావించి పిదప మహిళాభక్తులు ఇరవై వేల దీపాలను వెలిగించినారు. ఇట్టి కార్యక్రమములో ఉత్సవ కమిటీ అమ్మవారి కానుకగా తోట సంధ్యారాణి ,ఆకుల రాధాక చీరలను బహుకరించినారు. ఇట్టి కార్యక్రమములో ఉత్సవ కమిటీ సభ్యులు బండారి రాజమల్లు,గడ్డం రవిగౌడ్, కొండి లక్ష్మిపతి, తాటిపాముల రాజేష్,లెంకలరాజిరెడ్డి, తోకల మల్లయ్య, బొయినా కొమురయ్య ,దిడ్డి ఎల్లయ్య, చిలకశ్రీనివాస్ ,వీరారెడ్డి ,రా పెల్లిసాంబమూర్తి ,సిరిపురం రమేశ్ ,మాటేటి సతిష్, బొద్దులవేణు,దారాశ్రీనివాస్, ఆడెపు రాజమౌళి అధిక సంఖ్యలో మహిళా భక్తులుపాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బీ.ఆర్.ఎస్ నాయకులు



**అగ్ని ధార న్యూస్ సుల్తానాబాద్ :** ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు నివాసంలో సుల్తానాబాద్ మండల బీ.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ప్రేమ్ చందర్ రావు గట్టేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రాజమౌళి విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు లక్ష్మి నారాయణ వేగోలపు శంకర్ అనుచరులతో బి.ఆర్.ఎస్ పార్టీని వీడి ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పిపార్టీ లోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాన్నాయక దామోదర్ రావు, అబ్బయ్య గౌడ్, సాయిరి మహేందర్ కాంగ్రెస్ నాయకులుతదితరులు పాల్గొన్నారు.

# గర్రెపల్లి విండో చైర్మన్ ను సస్పెండ్ చేయాలి

**టి రాజ్ కుమార్ బీసీ యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్**



**అగ్ని ధార న్యూస్ సుల్తానాబాద్ :** భూమి కొనుగోలు పేరిట సుల్తానాబాద్ మండల కేంద్రంలోని గర్రెపల్లి సింగిల్ విండో సొమ్మును కాజేసిన చైర్మన్ జూపల్లి సందీప్ రావును పదవి నుంచి తొలగించాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ తంగళ్లపల్లి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. రూ.39 లక్షలకు భూమి కొని రూ.44 లక్షలకు కొనుగోలు చేసినట్లు పత్రాలు సృష్టించి రూ.5 లక్షలు అక్రమంగా కొల్లగొట్టాడని ఆరోపించారు. అంతటితో ఆగకుండా భూమి విక్రయించిన అమాయకుడైన బీసీ వర్గానికి చెందిన సందెవేని శ్రీనివాస్ వద్ద రూ.2 లక్షలు బెదిరించి తీసుకున్నాడని విమర్శించారు. రాష్ట్రంలో బీసీలపై అగ్రవర్ణాలు చేస్తున్న దాడులకు ఒక నిదర్శనమని పేర్కొన్నారు. కలెక్టర్ విచారణ చేపట్టి విండో చైర్మన్ నుంచి రూ.5 లక్షల సంఘం సొమ్మును రికవరీ చేయడమే కాకుండా బెదిరించి తీసుకున్న రూ.2 లక్షలను భూమి విక్రయించిన బాధితుడికి ఇప్పించాలని డిమాండ్ చేశారు. దీనిపై జిల్లాకు చెందిన ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

# పొనుగోటి శ్రీనివాసరావు సుడిగాలిపర్యటన

**అగ్నిదారన్యూస్ ఎండ పల్లి :** జగిత్యాల జిల్లా ఉమ్మడి వెలగటూర్ మండలంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పొనుగోటి శ్రీనివాసరావు సుడిగాలి పర్యటన ఎండపల్లి మండలం అంబారీపేట గ్రామానికి చెందిన తనుగుల సత్యనారాయణ (కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త) గౌడ్ కవిత గార్ల కూతురు అల్లున్ని (నూతన వధూవరులను) ఆశీర్వదించడం జరిగింది. గుల్లకోట గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సత్యం ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొంది ఇంటికి వచ్చిన సత్యంను వారి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగిందిపాతగూడూర్ గ్రామానికి చెందిన నులిగొండ కోదండరాములు ఇటీవల మృతి చెందారు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు

వెల్గటూర్ గ్రామానికి చెందిన రేణిగుంట ప్రసాద్ తల్లి ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ధర్మపురి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ మరియు ధర్మపురి దేవస్థానం మాజీ చైర్మన్ జువ్వాడి సూర్యరావు ఇటీవల మృతి చెందగా ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని నివాళులు అర్పించారు.చేగ్యం గ్రామానికి చెందిన ఓల్లాజీ లక్ష్మి-కీర్తిశేషులు నారాయణ కూతురు రుచిత వివాహానికి వారి మేనమామ శ్రీరాముల రాజయ్య వజ్రమ్మ వివాహానికి రావలసిందిగా వివాహ పత్రికను అందజేయగా వారికి రూపాయల 5 వేల ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర యువజన కార్యదర్శి ఎల్క రాజు యాదవ్ రాజరాంపల్లి మాజీ సర్పంచ్ గెల్లుశేఖర్ యాదవ్ అంబర్పేట మాజీ ఎంపీటీసీ సుజాత రాజేశం , చెగ్యం మాజీ ఎంపిటిసి రంగు తిరుపతి గౌడ్, వెలగటూర్ మండలం మాజీ వైస్ ఎంపీపీ ముస్కు దేవేందర్ రెడ్డి కవిత, వెల్గటూర్ మాజీ జెడ్పిటిసి బొడ్డు సుధారాణి రామస్వామి, పడకల్ మాజీ సర్పంచ్ కంది లావణ్య విష్ణు,గొడిసలపేట మాజీ సర్పంచ్ గోపు పోషయ్య యాదవ్, ముంజంపల్లి మాజీ ఎంపిటిసి రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కుల గణన సర్వేకు అందరూ సహకరించండి.

## మంథని డీఎల్పీఓ సతీష్.

**అగ్నిధార(రామగిరి మండలం):** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ప్రభుత్వ కుల గణన సర్వేకు అందరూ సహకరించలనిమంథని డీఎల్పీఓ కొమ్మెర.సతీష్ అన్నారు.రామగిరి మండలంలోని నవాబ్ పెట,బేగంపేట గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న సర్వేను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.గ్రామంలో జరుగుతున్న సర్వేను పరిశీలించారు.ప్రతిరోజు సర్వేలో 15 ఇండ్లకు తగ్గకుండా సర్వే జరగాలని ఆదేశించారు. సర్వేపై తగు సూచనలు ఎనిమినేటర్ల కు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ లు పెంచాల.రత్నాకర్, అంకతి శ్యామ్ ప్రసాద్ లు పాల్గొన్నారు.అదే విధంగా 15 గ్రామపంచాయతీ లో సర్వే వేగవంతంగా జరుగుతుంది. ప్రభుత్వము కుల గణనా, ఆర్థిక,రాజకీయ ఇతర అంశాలపై సర్వే నిర్వహిస్తుంది.ఈ క్రమంలో రామగిరి మండలంలో 17 గ్రామాలలో సర్వేను 102 మంది ఏనుమ్యూరేటర్లు నిర్వహిస్తున్నారు. ఇంటింటికి వెళ్లి వారి స్థితిగతులను అడిగి తెలుసుకుంటున్నారు. ఎంపీడీఓ బద్రి శైలాజ రాణి,ఎంపీఓ దేవరకొండ ఉమేష్,ఐసీడీఎస్ సూపర వైజర్ లు పల్లె అనిత, పర్కల.శారదా, డిప్యూటీ తహసీల్దార్ రుద్రంబట్ల మానస, మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్, ఆర్.ఐ లు కే. మహేష్,రెవెల్లి నిహారిక, ఐకేపీ ఏపీఎం గొట్టే స్వరూప రాణి, గ్రిడ్ ఏ.ఈ వాసవి, ఉపాధి ఈ.సీ రాసపల్లి లక్ష్మన్ లు ఆయా గ్రామాలలో సర్వే పనులను పరిశీలిస్తున్నారు.

# మృతుని కుటుంబానికి గ్రామస్తుల ఆర్థిక సహాయం.

**అగ్నిధార(రామగిరి మండలం):** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రాంనగర్ లో గడ్డం కనకయ్యకు గ్రామస్తులందరూ కలిసి మంగళవారం ఆర్థిక సహాయం అందించారు. ఇటీవల కనుకయ్య భార్య,అత్త ఊహించని రీతిలో విద్యుత్ ఘాతంతో మంటల్లో ఆహుతి అయ్యారు.ఈ క్రమంలో పల్లె ప్రతిమ పీవీరావు,అల్లి రమేష్, బత్తిని ప్రశాంత్ ,చిట్టవెన రాజేశం వేముల రాజు,మార్గం శ్రీధర్,బల్లి శ్రీనివాస్,బండారి రమేష్, ఇప్పకాయల శివ, ఇజ్జగిరి రాజు,వడ్లకొండ మధుకర్, కట్ట. భరత్,డాక్టర్ ఎలబోయిన.మొగిలి,ఒర్రె పవన్ కళ్యాణ్, నర్రా గణేష్, కట్టేకోల సాయి ఆశడపు ఓదెలు,బుద్దే సురేష్,అల్లేపు కళ్యాణ్,మిట్టం దేవరాజ్, కోదురుపాక సాయి,నూనె శ్రీకాంత్ లు కలిసి తమ వంతుగా జమచేసిన రూ.13,516/- ల నగదును అందచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బండి సారయ్య, కొవ్వూరి సురేష్, సందెవేన కుమార్, సోమరపు కనకయ్య, పిట్ల రవి, ఓడ్నాల రాధాకృష్ణ, సముద్రాల తిరుపతి,సమ్మెట శ్రీకాంత్, ఇరవేన రాములు,విపిఆర్ విజయ్, పెయ్యాల రమేష్, లింగయ్య,పుష్ప,బల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టిపిసిసి కార్యదర్శి జన్మదిన వేడుకలు



అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం రోజు టిపిసిసి కార్యదర్శి పెర్క శ్యామ్ జన్మదిన వేడుకలను పెద్దపల్లి లోని తన నివాసంలో పార్లమెంట్ నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానం చేసి బర్త్ డే కేక్ ను కట్ చేసి తినిపించారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులను అందుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి,గాండ్ల మోహన్, సంతోష్ శిలారపు శ్రీనివాస్, మేకల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు కళ్ళలో ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని:** రైతుల కళ్ళలో ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ అన్నారు. అంతర్గం మండలం వీసంపేట్ పోట్యల ,సోమనపల్లి,మంగళవారం రోజున ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మక్కన్ సింగ్ ప్రారంభించారు.ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ..ధాన్యంలో ఎలాంటి కటింగ్ లేకుండా కేంద్రాల ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు. సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 బోనస్ చెల్లిస్తామని రైతులు భరోసాగా ఉండాలని తెలిపారు. దళారుల చేతిలో మోసపోవద్దని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, వాటిని రైతుకు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొందరు ప్రతిపక్ష పార్టీల నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని, ప్రతి గింజ సన్న వడ్లకు బోనస్ రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని హామీ ఇచ్చారు. నిబంధనలు మేరకు ధాన్యంలో తేమ శాతం ఉండేలా రైతులు ధాన్యాన్ని ఆరబోయాలని సూచించారు. తడిసిన, మొలకెత్తిన ధాన్యం ఉంటే వేరువేరుగా ఉంచాలని మిలర్లతో మాట్లాడి సపరేటుగా మద్దతు ధరకు కొనుగోలు చేయించే భాధ్యత నాదేనని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రానున్న యాసంగి సాగుకు అనురాధ కార్తెలో నార్లు పోయాలని, తద్వారా అనుకూల వాతావరణంలో పంట చేతికి వస్తుందని అన్నారు. యాసంగిలో తెగుళ్లను తట్టుకునే వరి రకాలను సాగు చేసుకోవాలని రైతులకు వివరించారు. 1010, 64, 118 రకాల యాసంగికి అనుకూలమన్నారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, ప్రజా పాలనలో రైతులకు మేలు చేయడమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యంఅన్నారు.ఈకార్యక్రమాల్లో గ్రామ సమాఖ్య సంఘం నిర్వహులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసిలు, కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ హియరింగ్ కు ముందే ఏం చేశారో చెప్పాలి...

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** దేశానికి వెలుగుల అందించేందుకు తమ భూములను త్యాగం చేసిన ఎన్టీపీసీ భూ నిర్వాసితులకు ఎన్ టి పి సి యాజమాన్యం అన్యాయం చేసిందని వారి జీవితాలను చీకటిమయం చేసిందని రామగుండం మాజీ శాసనసభ్యులు చందర్ అన్నారు. మంగళవారం ఎన్టిపిసి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ...

ఎన్టిపిసి నిర్మాణం కోసం తమ భూములను ఇచ్చిన భూనిర్వాసితులకు ఇప్పటివరకు ఎన్టీపీసీ యాజమాన్యం చేసింది ఏమీ లేదని ఉద్యోగ కల్పనలో అభివృద్ధి లో ఉపాధి అవకాశాలు కల్పించడంలో విఫలమైందని అన్నారు.1978 లో ప్రారంభమైన ఎన్టీపీసీ 1985 నాటికి 2 వేల ఒక వంద యూనిట్ల ఉత్పత్తికి చేరుకుందని,2014 సంవత్సరంలో ఈ ప్రాంతంలో 10 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసిందని చెప్పారు. భూములు ఇచ్చిన నిర్వాసితులకు యజమాన్యం చేసింది శున్యం అన్నారు. 2400 మెగావాట్ల విద్యుత్ కేంద్రం కోసం యాజమాన్యం ఈనెల 29వ తేదీన నిర్వహించ తలపెట్టిన పబ్లిక్ హియరింగ్ కు ముందే నిర్వాసీతులకు సి ఎస్ ఆర్ నిధులు ఎంతా కేటాయించారోఈ ప్రాంత యువతకు ఎంతమంది ఉద్యోగ అవకాశం కల్పించారో చెప్పాలని డిమాండ్ చేశారు. నిర్వాసితుల పిల్లలకు కె.జీ.నుంచి పి.జి వరకు కార్పోరేట్ విద్యను అందించేందుకు ప్రత్యేక విద్యాలయాలు ఏర్పాటు చేయాలని ఈ పాఠశాలలో భూ నిర్వాసీతుల పిల్లలకు ఉచిత విద్యను అందించాలన్నారు. ఎన్టిపిసి విధి విధానాలను నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ పబ్లిక్ హియరింగ్ కు ముందే నిరసన కార్యక్రమాలను బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు.యజమాన్యం నిర్వాసితులకు న్యాయం చేసే వరకు పోరాడుతుందని, చందర్ తెలిపారు అన్నారు. ఈ విలేఖరుల సమావేశం లో డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు ,కార్పోరేటర్లు కుమ్మరి శ్రీనివాస్ , కల్వచర్ల కృష్ణ వేణీ, బాదె అంజలి, నాయకులు బుర్ర శంకర్ గౌడ్, పర్వతాలు, నారాయణదాసు మారుతి, వీరాలాల్ చందు, శంకర్ ,మల్లేష్ ,కిరన్ జీ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఓసిపి టూ లో మధుమేహం పై అవగాహణ కార్యక్రమం.




**అగ్నిధార(రామగిరి మండలం):** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం అర్జీ త్రీ ఏరియా లోని ఓసిపి టూ ఉపరితల గని ఆవరణలో మధుమేహం పై అవగాహణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ నెల 13వ తేది అంతర్జాతీయ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఓసిపి టూ ఉద్యోగులకు నిర్వహించిన ఆరోగ్య అవగాహణ కార్యక్రమంలో భాగంగా రామగుండం ఏరియా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ పద్మ హాజరై మధుమేహం పై అవగాహణ కల్పించారు.దీనిలో భాగంగా మధుమేహం వ్యాధి బారిన పడడానికి గల కారణాలు, అదేవిధంగా తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు. మధుమేహం ఉన్నవారందరు కూడా క్రమం తప్పకుండా వైద్యులను సంప్రదించి, వారి సలహ మేరకు మందులు వాడుతూ, ఆహారనియమాలు పాటించాలని అన్నారు. అదేవిధంగా శీతాకాలం దృష్టిలో ఉంచుకొని ప్రతి ఉద్యోగి వ్యాయామం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ కె.వి.రామారావు, గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రరెడ్డి, రామిళ్ళ మనోహర్, అధికారుల సంఘం నాయకులు టి.నాగేశ్వరరావు,భద్రతా అధికారి ఆసిఫ్ యాసిన్, సంక్షేమాధికారి బి.మురళి,ఇతర అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

# దేశ నిర్మాణంలో విద్యార్థులదే కీలక పాత్ర ప్రధానోపాధ్యాయులు ప్రియదర్శిని




**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల పరిధిలోని కొత్తూరు బి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు టీ షర్ట్, ఐడెంటీ కార్డు, బెల్ట్ లను పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు ప్రియదర్శిని మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణను అలవాటు చేసుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. అప్పుడే దేశ నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నగేష్,సిద్దన్న,బాబు,భాస్కర్,ప్రసాద్ బాబు, తారా బాయి,మరియు సునీత పాల్గొన్నారు.

## కేసుల నుంచి తప్పించుకొనేందుకేనా?

**హైదరాబాద్ :** లంగాణకు చెందిన మాజీ మంత్రి కేటీఆర్ ఢిల్లీ పర్యటనకు వెళ్లిన విషయం అందరికీ తెలిసిందే. అయితే హైదరాబాద్ ఫార్ములా వన్ కార్ రేసుకు సంబంధించి అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కేటీఆర్, ఒక్కసారిగా ఢిల్లీ టూర్ కు వెళుతున్నట్లు ప్రకటించారు. ఢిల్లీ టూర్ కు వెళ్లిన కేసీఆర్, అక్కడ బీజేపీ నేతలను కలిశారు.ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పై ఫిర్యాదు చేసేందుకు వెళ్లినట్లు కేటీఆర్ స్వయంగా ట్విట్టర్లో ప్రకటించారు. కానీ అసలు విషయం అది కాదని, ఇప్పటికే అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కేటీఆర్, బీజేపీని ప్రసన్నం చేసుకునేందుకు ఢిల్లీ వెళ్లినట్లు ప్రభుత్వ విప్, కాంగ్రెస్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆరోపించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావని, ఏనాడు ప్రజా సమస్యలను పట్టించుకున్న పాపాన లేదన్నారు. నేడు తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన ప్రతి హామీని నెరవేరుస్తూ.. నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనపై దృష్టి సారించి ప్రజాదరణ పొందుతుండగా, అది ఓర్వలేని బీఆర్ఎస్ అబద్ధపు ప్రచారాలు సాగిస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో జాబ్స్ నోటిఫికేషన్స్, ప్రభుత్వ పథకాలు పకడ్బందీగా అమలు చేస్తుండగా, ప్రజలకు మేలు జరగడం సహించలేని స్థితిలో బీఆర్ఎస్ ఉందన్నారు.ఢిల్లీ వెళ్లిన కేటీఆర్, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీతో చీకటి ఒప్పందాలు చేసుకునేందుకు వెళ్లినట్లు విమర్శించారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అనేక అక్రమాలకు పాల్పడ్డారని, తనపై వచ్చిన అవినీతి ఆరోపణలను కప్పిపుచ్చుకునేందుకు, బీజేపీ పెద్దలతో ఒప్పందం కోసం ఢిల్లీకి వెళ్లినట్లు లక్ష్మణ్ కుమార్ విమర్శించారు. కేటీఆర్ నిజాయితీపరుడైతే ఢిల్లీకి ఎందుకు వెళ్లారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. కానీ ఎట్టి పరిస్థితుల్లో బీఆర్ఎస్ నాయకుల అక్రమాలను తాము ప్రజల ముందు ఉంచుతామని, ఇప్పటికైనా ఆ పార్టీ నాయకులు చేస్తున్న అబద్ధపు ప్రచారాలను మానుకోవాలని హితవు పలికారు.

## ఫామ్ హౌస్ కేసులో మలుపులు

**హైదరాబాద్ :** జన్వాడ ఫామ్ హౌస్ పార్టీ కేసుపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. కొకైన్ డ్రగ్ పాజిటివ్ రావటంతో మోకిలా పీఎస్‌లో ఔఆఖఅ సెక్షన్ కింద కేసు మద్దూరి విజయ్‌పై కేసు నమోదు అయ్యింది. దీంతో కొద్దిరోజులపాటు పోలీసులు సైలెంట్ అయ్యారు.ఈ కేసులో నిందితుడిగా విజయ్ మద్దూరికి లుకౌట్ నోటీసులు జారీ చేశారు పోలీసులు. విదేశాలకు పారిపోయే అవకాశముందన్న సమాచారంతో విజయ్‌కు పోలీసులు లుక్ అవుట్ నోటీసులు ఇచ్చినట్టు తెలుస్తోంది.ఈ కేసులో విచారణ జరుగుతుండడంతో డ్రగ్స్ ఎక్కడి నుంచి వచ్చేయన్న దానిపై అధికారులు ఫోకస్ చేశారు. ఇంతకీ డ్రగ్స్ ఎక్కడ తీసుకున్నాడు? ఆయన ఫోన్ విషయంలో పోలీసులను తప్పుదోవ పట్టించాడట. పట్టుబడిన రోజు తన ఫోన్ కాకుండా, మరో మహిళ ఫోన్‌ను పోలీసులకు అందజేశాడు. దీనిపై మరో కేసు నమోదు చేయడానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం.విజయ్ ఎవరి ద్వారా డ్రగ్స్ తీసుకున్నాడనే దానిపై ఆరా తీస్తున్నారు. అరెస్ట్ కాకుండా ముందగా న్యాయస్థానాన్ని సంప్రదించాడు. విచారణకు సహకరించకుండా మరో దేశానికి వెళ్తాడనే సమాచారం పోలీసులకు వచ్చింది. విదేశీ మద్యం కొనుగోలు, డ్రగ్స్‌పై ఎవరి దగ్గర తీసుకున్నాడనేది తేలితే ఈ కేసు ముగింపు రావడం ఖాయమని అంటున్నారు.

## ఆలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

**వరంగల్ :** రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం గొప్ప కార్యాచరణతో ముందుకు సాగుతున్నదని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ అన్నారు. బల్దియా పరిధిలోని 34 వ డివిజన్ లోని శివనగర్ రామాలయంలో బల్దియా సాధారణ (జనరల్) నిధులు రూ. 35 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు మంత్రి సురేఖ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ? ప్రజాప్రతినిధులకు అధికారులు, ప్రజలు సహకరిస్తేనే అభివృద్ధి పనులు ముందుకు సాగుతాయని మంత్రి కొండా సురేఖ అన్నారు. నేటి వరకు ఆలయ అభివృద్ధికి ఆలయ కమిటీ ఎవరి నుంచి ఏమీ ఆశించకుండా సొంత నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని మంత్రి ప్రశంసించారు. బల్దియా సాధారణ నిధులతో పాటు, దేవాలయం అభివృద్ధికి అవసరమైతే దేవాదాయ శాఖ నుంచి కూడా నిధులు అందిస్తామని మంత్రి సురేఖ హామీ ఇచ్చారు. స్థానిక మంత్రిగా ఈ ప్రాంత అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని మంత్రి భరోసానిచ్చారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com